Andhra Jyoti, Vijayawada. Regd. No. H. 543 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు
	2-50	2-75
	7-75	8-00
	15-50	16-00
	31-00	32-00
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 534, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రెస్ బ్లాకులు
అటోమేటిక్, టైప్ బ్లాకులు
నాణ్యంతో చేయించుకోగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 534, విజయవాడ-2

సంపుటి 6 సంచిక 34 | విజయవాడ, ఆగస్టు 3, 1965 మంగళవారం | 6 పేజీలు :: 8 పైసలు

పొలం ప్రాతిపదికపై రైతులకు ఎరువుల పంపిణీకి ఏర్పాటు

వ్యవసాయ విస్తరణ శాఖాధికారి, గ్రామసేవక్ సిఫారసుల ఆధారంగా ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వు

అసెంబ్లీలో మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటన

పది రోజులలో కనీసం లక్షటన్నుల ఎరువులను సరఫరా చేయవలసిందిగా కేంద్రానికి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఆగస్టు 2—

రాష్ట్రానికి ఎరువులు ఏ మేరకు లభించినా వాటిని రైతులకు వారికిగల పొలం ప్రాతిపదికపై పంపిణీ చేయగలమని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ పైనేని లక్ష్మణస్వామి ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి మంత్రి సమాధానం చెబుతూ సహకార సంఘాల ఎరువులను విశ్వాసేసి మా రమేనని, తమకు తామూగా ఎరువులను పంపిణీ చేయజాలరని వివరించారు. ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఎరువులను వ్యవసాయ విస్తరణ శాఖోద్యోగి, గ్రామ సేవకులు చేసిన సిఫారసుల ప్రాతిపదికగా ఎరువులను సహకార సంఘాలు పంపిణీ చేస్తాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ ఉద్యోగులు గ్రామ సేవకులు ఒక్కొక్క రైతుకుగల పొలాన్ని ప్రాతిపదికగా తీసుకొని సిఫారసులు చేస్తారని ఆయన వివరించారు.

కడచిన నాలుగు సంవత్సరాలకంటె ఈ ఏడాది అదనంగా అరు లక్షల టన్నుల ఎరువులు సరఫరా చేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినదని మంత్రి చెప్పారు.

రాష్ట్రానికి	1961-62 లో	2 34 441 టన్నులు.
	1962-63 లో	3 67 345 టన్నులు.
	1963-64 లో	4.12 906 టన్నుల ఎరువులు సరఫరా అయినవని మంత్రి చెప్పారు.

అయితే ఈ ఏడాది జూలైతో ముగిసే ఆరుమాసాలకు రెండు లక్షల 94 వేల టన్నుల ఎరువులు సరఫరా చేయవలసిందిగా కోరగా 82 వేల టన్నులు మాత్రమే వచ్చినవని ఆయన వివరించారు.

శ్రీ బలరామరెడ్డి ఇంకా ఇలా చెప్పారు: "స్టాకింగ్ పాయింట్ ప్యాడ్డీలకు ఉత్పత్తి చేసే సూపర్ ఫాస్ఫేట్ ముడిపదార్థం-వర్జర్-లభ్యంకాని కారణంగా ఈ ఏడాది లభ్యం కాలేదని కేంద్రానికి తెలియజేశాము (వర్జర్ను విదేశాలనుంచే దిగుమతి చేసుకోవలసివుంది) ఈ ఫ్యాక్టరీలకు ముడిపదార్థం అందజేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది.

"వర్షాలు ఆలస్యం కావడంవల్ల నాట్లు నెలరోజులపాటు ఆలస్యంగా పడినవని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధనకు ఎరువులు అవసరమని కూడా కేంద్రానికి తెలియజేశాము. ఎరువుల కొరతవల్ల నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉత్పత్తి జరగని పక్షంలో పొరుగు రాష్ట్రాలకు మిగులు ధాన్యాన్ని సరఫరా చేయలేమన్న భయాన్ని కూడా కేంద్రానికి తెలియజేశాము. ఈ పరిస్థితి ఇప్పటికంగా నిర్యోగమాటంగా చెప్పాము.

"రైతులకు ఎకరానికి 40 నుంచి 50 పౌండ్ల వరకు ఎరువులు అవసరంకాగా ఎకరానికి రెండు కిలో ఎరువులు కూడా దొరికేపరిస్థితి ప్రస్తుతం లేదు"

ఎరువుల బ్లాక్‌మార్కెటింగ్

ఎరువులలో బ్లాక్ మార్కెటింగ్ జరిగితే దానికి సహకార సంఘాలుగాని, రైతులుగాని బాధ్యులని మంత్రి వివరించారు. అందువల్ల రైతులకు సహకార సంఘాల వారు ఎరువులను కేటాయించకుండా చూడడానికి వ్యవసాయ విస్తరణ శాఖోద్యోగి, గ్రామ సేవకుని సిఫారసులపై ఎరువులను పంపిణీ చేయవలసిందిగా ఆదేశించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఏ ప్రాతిపదికపై ఎరువులను కేటాయిస్తున్నది తెలపవలసిందిగా కేంద్రాన్ని కోరామని శ్రీ బలరామరెడ్డి చెప్పారు. ఎరువుల సరఫరాకు సంబంధించిన పంపిణీ విధానాన్ని గురించి దానితో సంబంధం గల అధికారులలో ముఖ్యమంత్రి చర్చించి వుంటారని ఆయన అన్నారు.

రానున్న పది రోజులలో కనీసం లక్ష టన్నుల ఎరువులు

రాష్ట్రంలో ఆహారోత్పత్తి దెబ్బ తినకుండా వుండాలంటే వచ్చే పది రోజులలో కనీసం లక్ష టన్నుల ఎరువులను సరఫరా చేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్రానికి 1961-62 లో 2 34 441 టన్నులు, 1962-63 లో 3 67 345 టన్నులు, 1963-64 లో 4.12 906 టన్నుల ఎరువులు సరఫరా అయినవని మంత్రి చెప్పారు. అయితే ఈ ఏడాది జూలైతో ముగిసే ఆరుమాసాలకు రెండు లక్షల 94 వేల టన్నుల ఎరువులు సరఫరా చేయవలసిందిగా కోరగా 82 వేల టన్నులు మాత్రమే వచ్చినవని ఆయన వివరించారు.

శ్రీ బలరామరెడ్డి ఇంకా ఇలా చెప్పారు: "స్టాకింగ్ పాయింట్ ప్యాడ్డీలకు ఉత్పత్తి చేసే సూపర్ ఫాస్ఫేట్ ముడిపదార్థం-వర్జర్-లభ్యంకాని కారణంగా ఈ ఏడాది లభ్యం కాలేదని కేంద్రానికి తెలియజేశాము (వర్జర్ను విదేశాలనుంచే దిగుమతి చేసుకోవలసివుంది) ఈ ఫ్యాక్టరీలకు ముడిపదార్థం అందజేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది.

"వర్షాలు ఆలస్యం కావడంవల్ల నాట్లు నెలరోజులపాటు ఆలస్యంగా పడినవని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధనకు ఎరువులు అవసరమని కూడా కేంద్రానికి తెలియజేశాము. ఎరువుల కొరతవల్ల నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉత్పత్తి జరగని పక్షంలో పొరుగు రాష్ట్రాలకు మిగులు ధాన్యాన్ని సరఫరా చేయలేమన్న భయాన్ని కూడా కేంద్రానికి తెలియజేశాము. ఈ పరిస్థితి ఇప్పటికంగా నిర్యోగమాటంగా చెప్పాము.

"రైతులకు ఎకరానికి 40 నుంచి 50 పౌండ్ల వరకు ఎరువులు అవసరంకాగా ఎకరానికి రెండు కిలో ఎరువులు కూడా దొరికేపరిస్థితి ప్రస్తుతం లేదు"

దుర్గతిపాలైన ఉత్తమ సంకల్పం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 2—ఒక అమలుపరి భవన నిర్మాణ సంకల్పం ఎటి దుర్గతిపాలైందీ నేడు శాసన సభలో విదితమైంది.

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం తాలూకాలోని రాజానగరం గ్రామంలో అమలుపరి భవన నిర్మాణానికి 1961-62లో ప్రభుత్వం 76,000 రూపాయలను మంజూరుచేసింది.

ఆ గ్రామం ఏటెన్ని ప్రాంతంలోనిది. ఈ పని నిర్వహించడానికి అక్కడ ఎస్కార్ పెండర్ పెట్టలేదు. అంతుచేత మంజూరైన నిధికి కాలదోషం పట్టింది.

మరుసటి సంవత్సరం ఆ పని కాన్ని ప్రభుత్వం చేపట్టకోరగా ప్లానింగ్ కమిషన్ అందుకు వ్యతిరేకించింది. అంతటితో ప్రభుత్వం ఆ కృషిని విరమించింది

వాతావరణం

మద్రాసు, ఆగస్టు 2— రానున్న 48 గంటలవరకు వాతావరణ సూచన: ఆంధ్రప్రదేశ్‌లోని కొన్నిచోట్ల శీతలపాట జల్లులు మొదలుకొని ఒకమోస్తరు వర్షం పడవచ్చు.

మునిసిపల్ సిబ్బందికి పెన్షన్ పథకం వర్తింపు

ప్రతిపాదన పరిశీలనలో కలదని అసెంబ్లీలో న్యాయశాఖ మంత్రి వెల్లడి

హౌసింగ్‌బోర్డు కేటాయింపులలో అక్రమాలు జరిగితే విచారణ జరిపించగలమని హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఆగస్టు 2—

మునిసిపల్ ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని విస్తరింపజేసే ప్రతిపాదనను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని నేడు అసెంబ్లీలో న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియజేశారు

హైదరాబాద్‌లోని ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయం వచ్చినప్పుడు ఈ మెషీన్లను వినియోగించి గ్రంథాలయపునర్నిర్మాణంపై ప్రత్యేకాధికారి తన నివేదికను ఈ నెల ఆఖరులోగా సమర్పించగలరని తాను నమ్ముతున్నట్లు శ్రీ ఎన్. వేమయ్యకు ఆర్థిక మంత్రి చెప్పారు.

మరొక ప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ నాలుగు లినోటైప్ మెషీన్లు. రెండు ఇంటర్‌టైప్ మెషీన్లు సరాసరి 1956 నుంచి, 1964 వరకు మాత్రమే లభించడం పోవడంవల్ల వృథాగావున్నదని, లినోటైప్‌లను చురుగ్గా పనిచేసే ఉపయోగించడానికి వీలుండే లేదు విచారణ జరపవలసిందిగా ప్రత్యేకాధికారిని కోరామని, ఆంధ్ర వాటాగా మద్రాసు ముద్రణాలయపునర్నిర్మాణంపై ప్రత్యేకాధికారి తన నివేదికను ఈ నెల ఆఖరులోగా సమర్పించగలరని తాను నమ్ముతున్నట్లు శ్రీ ఎన్. వేమయ్యకు ఆర్థిక మంత్రి చెప్పారు.

హౌసింగ్ బోర్డునే ఇళ్ళ కేటాయింపు

ఇళ్ళ కేటాయింపులలో అక్రమాలు జరిగితే విచారణ జరిపించడం జరిగితే హౌసింగ్ బోర్డు విచారణ జరిపి సంబంధులకు విరుద్ధంగా ఇచ్చిన ఇళ్ళ కేటాయింపులను రద్దుచేయగలదని న్యాయశాఖ మంత్రి నేడు అసెంబ్లీలో హామీ ఇచ్చారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు, మరి

(మిగతా 8 వ పేజీలో)



ప్రధాని శాస్త్రి ప్రెసిడెంట్ టిటోతో కలిసి బెల్‌గ్రేడ్ వీధులలో టాపులేని కారులో వెడుతున్నప్పుడు ప్రజలు హర్షధ్వానాలు చేస్తున్నప్పటి చిత్రం

ఇండో-పాక్ వివాదం పరిష్కారానికి ఢిల్లీ అడ్డుపడుతున్నదట

—అయూబ్‌ఖాన్ ఆరోపణలు

రావల్పిండి, ఆగస్టు 2—

రాణ్ ఆఫ్ కచ్ ఒప్పందం ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల అన్ని వివాదాల పరిష్కారానికి దారితీయగలదన్న ఆశలు ఇండియా చర్యలవల్ల సన్నగిల్లినవని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ విన్న ఇక్కడ చెప్పారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఒక్క రేడియోలో వరంగిస్తూ కాశ్మీర్‌లో యుద్ధ విరమణరేఖవెంట ఇండియా తరచుగా ఉల్లంఘిస్తున్నదని, కాశ్మీర్‌లో ఇండియా దమన నీతిని అవలంబిస్తున్నదని ఆరోపించారు.

భారత రాజనీతిజ్ఞులు చేస్తున్నదల్లా ఒక సారి తిరస్కరించిన విన్యస్త నంది ప్రతిపాదనను వదేవదే నూచించడం ఒక్కటేనని ఆయన అన్నారు.

అనర్థకరంగావున్న వివాదాల పరిష్కారానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవలసిందిపోయి ఇటీవల ఒప్పందానికి మనము అంగీకరించడంలేదని భారతీయ నాయకులు ఎలాఅంటున్నారని ఆయన ప్రశ్నించారు.

పాకిస్తాన్ ఎల్లప్పుడూ ఇండియాతో శాంతిని, స్నేహాన్ని కోరుకున్నదని, తన ప్రభుత్వ విదేశాంగ విధానంలో ఇది అత్యంత ప్రధానమైనదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అన్నారు.

ఒప్పందాలను గౌరవించడానికి భారత నాయకులు అంగీకరించనందువల్ల మైత్రికోసం పాకిస్తాన్ చేస్తున్న కృషి విఫలమైనదని ఆయన చెప్పారు.

తమ విధానాలను పశ్చిమదేశాలు సరిగా అర్థం చేసుకొనలేదట

అయూబ్‌ఖాన్ ఆరోపణ

రావల్పిండి, ఆగస్టు 2— ఆసియాలో పాకిస్తాన్ విధానాన్ని పశ్చిమ దేశాలలో కొన్ని మిత్రరాజ్యాలు పూర్తిగా అవగాహన చేసుకోవలేకపోవడం దురదృష్టకరమని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ విన్న రేడియోలో వరంగిస్తూ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడం తమ విదేశాంగ విధానంలో ప్రధానమైన అంశమని ఆయన అన్నారు.

"మా మిత్రులతో మాకుగల ఒప్పందాలను గౌరవిస్తాము. అలాంటి గౌరవాన్నే వారి నుంచి మేము ఆశిస్తాము. అమెరికాతో మన సంబంధాలు చిక్కులకు దారితీశాయి. దానికి కారణం మనతో మూడుసార్లు సంప్రదించకుండా ఇండియాకు అమెరికా ఆయుధసహాయం చేయడమే

"అంగీకరించకుండా ఇండియాకు పెద్దఎత్తున ఆయుధసహాయం చేయడానికి అవకాశమిచ్చే దీర్ఘకాలిక ఒప్పందాన్ని అమెరికా కుదుర్చుకొన్నది.

"ఇండియాకు అమెరికా ఆయుధ సహాయంవల్ల మేము పెరిబుచ్చిన ఆందోళన పరిహరించుకుమైనవేవని తర్వాత రుజువైనది. గడచిన మూడు మాసాలుగానైన పరిహద్దులు పొడవునా ఇండియా పెద్దఎత్తునసైనికులను కేంద్రీకరించింది." అని అయూబ్ ఆరోపించారు.

పాకిస్తాన్‌కు సహాయాన్ని నాయదాపేయవలసిందిగా అమెరికా ప్రభుత్వం ప్రపంచ బ్యాంకును కోరినట్లు అన్నారు. మంచి తనకు పర్యవసానం కేవలం అయూబ్ చెప్పారు.

అమెరికన్ కాంగ్రెస్‌లో దానికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తికాకపోవడమే ఇందుకు కారణమని అమెరికా చెప్పినట్లు అయన అన్నారు. కాంగ్రెసు అధికార ముద్ర వేయకముందే ఇండియాకు సహాయం చేయగలమని బ్రహ్మాండం చేయడానికి ఇవేమీ అడ్డు రాలేవని ఆయన అన్నారు.

ఆర్థిక సహాయాన్ని రాజకీయంగా ఇతరులపై ఆధారపడడానికి సంబంధంలేదని తాను లోగడ వ్యక్తపరచినట్లు అయూబ్ చెప్పారు. పాకిస్తాన్ మిత్రులతోనూ ఎక్కువ మాట్లాడుతుంది కాని యుద్ధమానులతోనూ కాదని అయూబ్‌ఖాన్ అన్నారు.

హైదరాబాద్‌లో డిసెంబర్ నాటికి రేషనింగ్

ఢిల్లీనుంచి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఆగస్టు 2—

హైదరాబాద్ నగరంలో (జంటనగరాలలో) డిసెంబర్ ఆఖరులోగా చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెడతారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ఢిల్లీ నుంచి తిరిగి వచ్చినవెంటనే పత్రికావిలేకరులకు తెలియచేశారు.

ప్రథమదశలో ఒక్క హైదరాబాద్ నగరంలో మాత్రమే రేషనింగ్ ప్రవేశపెడతారు. ప్రతివ్యక్తికి రోజుకు ఎనిమిది ఔన్సుల బియ్యం, నాలుగు ఔన్సుల గోధుమలు ఇస్తారు. పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తుంది. డిసెంబర్‌కు ముందుగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి అవుతాయి.

పంపిణీకి సంబంధించిన మొత్తం వ్యయాన్ని, నగర పౌరులేలలో కావలసిన చర్యలను కేంద్రమే పూర్తిచేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఢిల్లీలో జరిగిన సమావేశంలో ప్రతి రాష్ట్రం ఆహార పదార్థాల విషయంలో ప్రత్యేక జోన్‌గా ఉన్న పద్ధతిని కొనసాగించాలన్న తన వాదాన్ని అంగీకరించినందుకు ముఖ్యమంత్రి హర్షాన్ని వెలిబుచ్చారు. ప్రస్తుతం పేర్కొనబడిన ఇబ్బందులేవున్నాగాని తగిన ధరల విషయంలో సైతం కేంద్రం హామీ ఉందన్నారు. పంపిణీ నే చిక్కులు లేవన్నారు.

ఆహారధాన్యాల విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారుపై జరిమానాలు విధించడం విస్తారమని ముఖ్యమంత్రి అన్నారు. వారిపై చర్య తీసుకొని విధానాలను అమలు చేయడం చేస్తారు. ఈ దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కలెక్టర్లకు అప్పగించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ప్రస్తుతం ఆహారపదార్థాల సంబంధంలో ఉల్లంఘించిన వారిపై చాలా తక్కువ రకం జరిమానాలను విధిస్తున్నారని ఆయన అన్నారు.

ఎరువుల విషయంలో కొరత వాస్తవికమైనదే అని ఆయన అన్నారు. గత సంవత్సరం రాష్ట్రానికి లభించినంత మొత్తం ఎరువులు ఈ సంవత్సరం లభ్యం కావని ముఖ్యమంత్రి అన్నారు. గత సంవత్సరం మూడున్నర లక్షల టన్నులు ఇవ్వడం జరిగింది.

చతుర్థ పంచవర్ష ప్రణాళిక విషయమై పట్టించగా, దేశం ప్రణాళికలో ఏ విధమైన మార్పులకు లోనుకాదని, ప్రస్తుత పరిస్థితులలో ఆశాలలో ఉండాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రణాళిక కూడా ఎట్టి పెద్దమార్పులకు గురికాదని, 700 కోట్ల రూపాయల మేరకు తగ్గదని ఆయన అన్నారు.

భారతదేశ ఆర్థిక విషయంలో చతుర్థ, పంచమ పంచవర్ష ప్రణాళికలు చాలా ముఖ్యమైనవని, ఈ రెండు ప్రణాళికా కాలాలు దేశానికి పరీక్షాసమయం వంటివని శ్రీ రెడ్డి చెప్పారు.

ఈ సహాయం ఎగుమతులకు తగినదిగా మనం మన కర్తవ్యాన్ని నెరవేర్చితే 1978 నాటికి దేశంలో కొత్తవస్తువుల విధింపులేని అవసరం ఉండదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. ఇప్పటికు ఎలాంటివి ఉన్నా ప్రణాళికా స్వరూపాన్ని తగ్గించరాదని ఆయన అన్నారు.

మద్రాసులో అరెస్టులు

మద్రాసు, ఆగస్టు 2— రాష్ట్రశాసనసభ సమావేశమయ్యే సెక్రటేరియట్ దగ్గరలో ఏ విధమైన పరిణామాలు జరగకుండా ఉండేందుకు పుకారుగా జరపగూడదని జారీచేసిన ఆదేశాలను ఉల్లంఘించిన పలువురు మద్రాసు సిటీపోలీసులు నేటి ఉదయం 30 మందిని నిర్బంధంలోకి తీసుకుంది.

కమ్యూనిస్టుపార్టీ డిపెక్యూలవిరుదలకోసం మద్రాసు గాసన సభకు ఊరేగింపు లేదనీయాలని ఒప్పుకున్నదాన్ని ఆధారం చేసుకొని ఈ ఏర్పాట్లు జారీ చేయబడింది.

వృద్ధాప్య భత్యం

త్వరితంగా అందేటట్టు తగు చర్యలు గైకొనాలని మంత్రిణికి స్పీకర్ ఆదేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 2—

అసెంబ్లీ ప్రస్తుత సమావేశం ముగిసేలోపుగా కడచిన జూన్ నెలాఖరు వరకు వృద్ధాప్య భత్యం కోసం దరఖాస్తులు పెట్టుకొన్నవారికి దాన్ని చెల్లించేటట్టు చూడవలసిందిగా స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి పదాలక్ష్మిని ఆదేశించారు.

దరఖాస్తులు జరిగాయి, ఎంత మంజూరు చేసినది, ఎంతమందికి ఇచ్చినది వివరాలను వరకు అందజేయాలనికూడా ఆయన కోరారు. దరఖాస్తులను పరిశీలించి, వారికి భత్యాన్ని ఇవ్వడంలో జాప్యానికి కారణమైన ఉద్యోగులపై తగిన చర్య తీసుకొనాలనికూడా స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి మంత్రిణిని కోరారు.

హైదరాబాద్ నగరంలో వృద్ధాప్య భత్యాన్ని ఇవ్వడంలో జాప్యం జరుగుతున్నదని పేర్కొంటూ కాంగ్రెసు పక్షనేత శ్రీ ఎ. రామదేవ్ ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానంపై తీక్కం చేసుకొంటూ స్పీకర్ పైవిధంగా పేర్కొన్నారు.

ఈ జాప్యం హైదరాబాద్‌లోనే గాక మొత్తం రాష్ట్రంలోనే కలదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఏర్పాటు చేశారు.

పేరు నమోదు చేసిన మొత్తంలోని ఎక్కువ అప్లికేషన్లు వచ్చినవని, అందువల్ల ఇటీవల అదనంగా సిబ్బంది నియమించామని శ్రీమతి పదాలక్ష్మి చెప్పారు. హైదరాబాద్ కలెక్టర్‌కు పంపిన దాదాపు అరువందల దరఖాస్తులు విజిలెన్స్ కమిషన్ పరిశీలనకు వెళ్ళినవని, అందువల్ల ఈ జాప్యం జరిగినదని శ్రీమతి పదాలక్ష్మి చెప్పారు.

యియత్నాం సమస్య

రాజకీయ పరిష్కారంపై ఉగాండా ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2— ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటే బొంబాయి నుంచి నేడిక్కడకు వచ్చారు.

వియత్నాం సమస్యలో డాక్టర్ ఒబోటేకు ప్రధాని శ్రీమతి, విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఢిల్లీ మేయరు శ్రీ సూరజ్‌ప్రకాశ్ అహమ్మద్ మహమ్మదాగత మిచ్చారు.

డాక్టర్ ఒబోటే ఇటీవల మాస్కో, పెకింగ్, లండన్‌లను సందర్శించారు. డాక్టర్ ఒబోటే వ్యక్తులవారితో మాట్లాడుతూ, వియత్నాం సంక్షోభం మరింత కాలంపాటు కొనసాగవచ్చునని, కాని తుదకు ఈ సమస్యను సైనిక చర్యల ద్వారాగాక, రాజకీయంగానే పరిష్కరించవలసి వున్నదని చెప్పారు.

సమస్యను పెకింగ్, లండన్‌లను తాను ఇటీవల సందర్శించి అక్కడి నాయకులతో చర్చలు జరిపానని ఈ చర్చలను బట్టి వియత్నామ్ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధించే అవకాశాలు కలవని తాను అభిప్రాయ పడ్డానని ఒబోటే పేర్కొన్నారు.

అఫ్రికాలో నెల్సన్ గురించి మాట్లాడుతూ చైనావారి సందేశమేమిటని ఒక విలేకరి ప్రశ్నించగా ఒబోటే సమాధానమిస్తూ ఈ సమస్యపై తన విధానాన్ని నిశ్చయించి ప్రకటనను త్వరలో రాగలదని వైస్ నాయకులు తనతో చెప్పారని అంటుచేత అఫ్రికన్ నేతలు వచ్చేవరకు వేచి వుండడం సముచితమని అన్నారు.

ప్రధానమంత్రితో శ్రీ నందా భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 2— కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కలుసుకుని వివిధ సమస్యలపై చర్చించారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా ప్రధాని మంత్రిని కలుసుకున్నారని వుంటాయి.

వేలాదిమంది అక్కడి నాయకులతో చర్చలు జరిపానని ఈ చర్చలను బట్టి వియత్నామ్ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధించే అవకాశాలు కలవని తాను అభిప్రాయ పడ్డానని ఒబోటే పేర్కొన్నారు.

అఫ్రికాలో నెల్సన్ గురించి మాట్లాడుతూ చైనావారి సందేశమేమిటని ఒక విలేకరి ప్రశ్నించగా ఒబోటే సమాధానమిస్తూ ఈ సమస్యపై తన విధానాన్ని నిశ్చయించి ప్రకటనను త్వరలో రాగలదని వైస్ నాయకులు తనతో చెప్పారని అంటుచేత అఫ్రికన్ నేతలు వచ్చేవరకు వేచి వుండడం సముచితమని అన్నారు.

తమ విధానాలను పశ్చిమదేశాలు సరిగా అర్థం చేసుకొనలేదట

అయూబ్‌ఖాన్ ఆరోపణ

రావల్పిండి, ఆగస్టు 2— ఆసియాలో పాకిస్తాన్ విధానాన్ని పశ్చిమ దేశాలలో కొన్ని మిత్రరాజ్యాలు పూర్తిగా అవగాహన చేసుకోవలేకపోవడం దురదృష్టకరమని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ విన్న రేడియోలో వరంగిస్తూ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడం తమ విదేశాంగ విధానంలో ప్రధానమైన అంశమని ఆయన అన్నారు.

"మా మిత్రులతో మాకుగల ఒప్పందాలను గౌరవిస్తాము. అలాంటి గౌరవాన్నే వారి నుంచి మేము ఆశిస్తాము. అమెరికాతో మన సంబంధాలు చిక్కులకు దారితీశాయి. దానికి కారణం మనతో మూడుసార్లు సంప్రదించకుండా ఇండియాకు అమెరికా ఆయుధసహాయం చేయడమే

"అంగీకరించకుండా ఇండియాకు పెద్దఎత్తున ఆయుధసహాయం చేయడానికి అవకాశమిచ్చే దీర్ఘకాలిక ఒప్పందాన్ని అమెరికా కుదుర్చుకొన్నది.

"ఇండియాకు అమెరికా ఆయుధ సహాయంవల్ల మేము వెలిబుచ్చిన ఆందోళన పరిహరించుకుమైనవేవని తర్వాత రుజువైనది. గడచిన మూడు మాసాలుగానైన పరిహద్దులు పొడవునా ఇండియా పెద్దఎత్తునసైనికులను కేంద్రీకరించింది." అని అయూబ్ ఆరోపించారు.

పాకిస్తాన్‌కు సహాయాన్ని నాయదాపేయవలసిందిగా అమెరికా ప్రభుత్వం ప్రపంచ బ్యాంకును కోరినట్లు అన్నారు. మంచి తనకు పర్యవసానం కేవలం అయూబ్ చెప్పారు.

అమెరికన్ కాంగ్రెస్‌లో దానికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తికాకపోవడమే ఇందుకు కారణమని అమెరికా చెప్పినట్లు అయన అన్నారు. కాంగ్రెసు అధికార ముద్ర వేయకముందే ఇండియాకు సహాయం చేయగలమని బ్రహ్మాండం చేయడానికి ఇవేమీ అడ్డు రాలేవని ఆయన అన్నారు.

ఆర్థిక సహాయాన్ని రాజకీయంగా ఇతరులపై ఆధారపడడానికి సంబంధంలేదని తాను లోగడ వ్యక్తపరచినట్లు అయూబ్ చెప్పారు. పాకిస్తాన్ మిత్రులతోనూ ఎక్కువ మాట్లాడుతుంది కాని యుద్ధమానులతోనూ కాదని అయూబ్‌ఖాన్ అన్నారు.

1965 ఆగస్టు 3 మంగళవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
శ్రావణ శుద్ధ సప్తమి
సప్తమి: రా॥ 11.16
చిత్త: సా॥ 1.55
వర్జ్యం రా॥ 7.40 నుంచి 9.18 వరకు
• • • •
1965 ఆగస్టు 4 బుధవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
శ్రావణ శుద్ధ అష్టమి
అష్టమి: రా॥ 11.30
స్వాతి: సా॥ 2.32
వర్జ్యం: రా॥ 8.22 నుంచి 10.04 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

రేషనింగ్

కొన్ని నెలలపాటు తీవ్రమైన తర్జన భర్జన జరిగిన తరువాత ఎట్టకేలకు సాహసోపేతమైన నిర్ణయం జరిగింది. రేషనింగును భారీయెత్తున ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రుల సంఘం నిర్ణయించింది.

లక్ష-లక్షకు పైగా జనాభా కలిగిన పట్టణాలన్నిటికి ఇది వర్తిస్తుంది. ఆటువంటి పట్టణాల జన సంఖ్య సుమారు పదికోట్లు వుంటుందని అంచనా. ఇంతమంది జనానికి, అన్ని పట్టణాలకు వప్పయి చేయడం సామాన్య విషయంకాదు. చాలా భారీయెత్తున సిబ్బంది, యంత్రాగం కావలసి వస్తుంది. మనిషికి సగటున రెండున్నర రూపాయల చొప్పున లెక్కకట్టితే మొత్తం 25 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.

లక్ష జనాభా కలిగిన పట్టణాలకు రేషనింగును పెట్టడానికి మరొక ఏడాది పైగా వ్యవధి పడుతుందట. ఈలోగానే మూడు లక్షల జనాభా కలిగిన పట్టణాలకు దాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయం జరిగింది.

ఇదంతా పట్టబద్ధమైన రేషనింగు. మనిషికి పన్నెండు ఔన్సుల రేషన్ ఇచ్చే పద్ధతిపై దీన్ని ప్రవేశపెడతారట. ఇక పట్టబద్ధంకాని రేషనింగు మార్గాంతరం లేకపోవడమే కారణ మనుకోవాలి. అందులోని సాధక బాధకాలన్నీ ఆలోచించి, సమర్థంగా సంతృప్తికరంగా అమలుజరపగలమనే విశ్వాసం కలిగిన తరువాతనే ముఖ్యమంత్రుల సంఘం ఈ నిర్ణయానికి వచ్చివుంటుందనికూడా అనుకోవాలి.

జపాన్‌లో పడవ ప్రమాదం: 18 మంది దుర్మరణం

టోక్యో, ఆగస్టు 2— వర్షపు జపాన్‌లోని ఓసాకో ఆకాశంలో నిన్న జరిగిన పడవ ప్రమాదంలో 18 మంది నీటిముంగిపోయారు. వారిలో ఐదిపిల్లలు ఎక్కువగా వున్నారు.

ఇంకా ఇద్దరి జాడ తెలియరాలేదు. పడవ ప్రయాణీకుల పూర్తి జాబితా తనవద్ద లేని కారణంగా ఎంతమంది ప్రమాదానికి గురైనారో జపానీస్ నౌకాశ్రయసంస్థవారు ఇదమిత్థంగా చెప్పలేకపోతున్నారు.

ఓసాకో ఆకాశంలో ఒక ఉగ్రతో విహారపు పడవ దీనావస్థ ఈ ప్రమాదం జరిగింది. విహారపు నౌకలో మొత్తం 56 మంది ప్రయాణీకులు వున్నారు. వారిలో 26 మంది ఐదిపిల్లలు.

పెన్షన్ పథకం

(4వ పేజీ తరువాయి)

పెన్షెలలో వున్నట్టు కనుగొన్న తర్వాత బ్యాలెట్ పెన్షెలలో లోపం కలదని తెలియకున్నారా?

మంత్రి: ఏ ఒక్క ప్రత్యేక సంఘటన ద్వారాగాని బ్యాలెట్ పెన్షెలలోపాన్ని తెలియగోవడం జరగలేదు.

మరొక అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, బ్యాలెట్ పెన్షెలు అక్రమంగా లేవన్న కారణంగా మునిసిపల్ ఎన్నికలను రద్దుచేయరని, బ్యాలెట్ పెన్షెలు కొనుగోలు విషయమై గోద్రెజ్ కంపెనీతో ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని తెలియజేశారు.

దనే చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వం ధోరణిలోనిబట్టి అది కూడా సుముఖంగానే వున్నట్టు అనుకోవచ్చు.

ఆహారం కొరత పట్టణాలలోనే అధికంగా వున్నది. పండే చోట్లనుంచి పట్టణాలకు వచ్చేవారికి బియ్యంగాని, మరొకటిగాని చేతులు మారి ధరలు పెరిగిపోతున్నాయి: సరకు దొరకడంలేదు. అటు రైతుకు సరైన ధర గిట్టుబాటు కావడం లేదు; ఇటు వినియోగదారుకు సరసమైన ధరకు దొరకడం లేదు. ఈ పరిస్థితి తరుగు రాష్ట్రాలకు, మిగులు రాష్ట్రాలకు సమానంగానే వుంటున్నది.

ప్రభుత్వం నెలకొల్పిన చౌకధరల దుకాణాలవల్ల కూడా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. ధరలు అదుపులోకి రాలేదు. జనులకు చౌక ధరల దుకాణాలను ఎంతగా పెంచినా ఫలితం వుండబోదు. కనుక రేషనింగును ప్రవేశపెట్టి, నిర్ణీత ధరకు, నిర్ణీతమైన ప్రమాణంలో సరకును ప్రజలకు అందజేసే పూచీని ప్రభుత్వం స్వీకరించడం మంచిదే.

అయితే, రేషనింగు మనకు కొత్త కాదు. స్వాతంత్ర్యసిద్ధి తరువాతకూడా సుమారు నాలుగైదేళ్ళపాటు అది కొనసాగింది. దాని బాధలు ప్రజలకు పరిచితమైనవే. నాణ్యమైన సరకు చీకటిబజారులోకి పోగా, నాసిరకం మాత్రమే సప్లయి అయ్యేది. కార్డుల పంపిణీపద్ధ, సరకు పంపిణీపద్ధ విచ్చలవిడిగా అవినీతి విజృంభించింది. ప్రజలలో విస్తృతంగా బయలుదేరిన అసంతృప్తివల్లనే అప్పటిలో రేషనింగును రద్దుచేయడం జరిగింది. సూత్రప్రాయంగా సమర్థనీయమైన ఆచరణలో అది ఎన్నో అవక తవకలకు దారితీసింది.

అందుచేత తిరిగి రేషనింగును ప్రవేశపెట్టడానికి ఆలోచన జరుగుతున్నదంటే, ప్రస్తుతపు ఆహార సమస్యను పరిష్కరించడానికి గైకొన్న అన్ని చర్యలు విఫలమవుతూ వుండడమే కారణ మనుకోవాలి. ప్రస్తుత స్థితిలో ఇంతకుమించి మార్గాంతరం లేకపోవడమే కారణ మనుకోవాలి. అందులోని సాధక బాధకాలన్నీ ఆలోచించి, సమర్థంగా సంతృప్తికరంగా అమలుజరపగలమనే విశ్వాసం కలిగిన తరువాతనే ముఖ్యమంత్రుల సంఘం ఈ నిర్ణయానికి వచ్చివుంటుందనికూడా అనుకోవాలి.

వనితావని

మహిళా మహోదయానికి శాసనాలుచేసిన దోహదం

శాసనాలవల్ల ప్రయోజనం ప్రగతిని పొందడం. ఈ దృష్టితో ఒక్క శతాబ్దకాలంలో మనదేశంలో వచ్చిన శాసనాలు, వాటివల్ల కలిగిన మార్పులు గమనించినట్లయితే అవి ఎంతగా స్త్రీ జనోద్ధరణకు ఉపయోగపడినవో తోచనగుతుంది. 19 వ శతాబ్ది ప్రారంభంలో పీడితులుగా ఉన్నత వర్గీయులో తప్ప సామాన్యస్త్రీకి విద్యనభ్యసించడం కుదనిదేలేదు. బహుభార్యాత్వం ప్రబలంగా వుండేది. వర్ణాధర్మతివుండేది. ఆర్థికస్వతంత్రత వుండేదికాదు. కాని, ఈ లోపాలలో పరిస్థితులు నేడు, వేలకు వేలమంది స్త్రీలు పురుషులతోపాటు స్కూళ్ళకు, విశ్వవిద్యాలయాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. వివాహ పద్ధతులు కొంతవరకు మారినవి. ఆర్థిక స్వాతంత్ర్యం లభించింది. కానవస్తున్నవి. పేదారాధ్యక్రమాలలోను, సాహితీ కళారంగాలలోను, అనేకులు రాణిస్తున్నారు. భారతరాజ్యాంగం (16 వ అధికరణ) స్త్రీ పురుషులకు ఉద్యోగాలలో సమానావకాశాలు గ్యారంటీ చేసింది. ఒక 150 సంవత్సరాల వ్యవధిలో ఇంతటి మార్పు ఎలావచ్చిందంటే, అందుకు తోడ్పడినవి కొంతవరకు శాసనాలే.

అయితే, కేవలం శాసనాలవల్లనే సమస్త మైన సుధారణలు సమసిపోతాయా అని కొందరు ప్రశ్నించవచ్చు. శాసనంవల్ల ప్రయోజనం కొంతవరకే. సమాజంలోని వ్యక్తులు శాసనాన్ని గౌరవించగలిగినదానే ఆ శాసనం ఉద్దేశించిన మేరకు జరగుతుంది. కొన్ని సాంఘిక కట్టుబాట్లు వెనుక దాగివున్న "చెడుగు"మ ప్రజలు అర్థం చేసుకున్నప్పుడే, వాటిని అంతమొందించ చేయడానికి తయారయిన శాసనాన్ని ప్రజలు మన్నించ గలుగుతారు.

వివాహ విషయమే తీసుకుందాం. ఇంగ్లీషువాడు మన దేశాన్ని పాలిస్తున్న రోజులలో కూడా వివాహ విషయంలో నానాదుష్టాంతాలు వచ్చాయి. ఉదాహరణకు బాల్య వివాహాలను నిషేధిస్తూ కొరడా చట్టం వచ్చింది. కాని పరిణయిన ప్రకారణలు తగ్గలేదు. పైపెచ్చు చట్టం వచ్చినదని భయపడి కొందరు ఉద్యోగస్థులైన పురుషులు బహిరంగంగా వివాహాలు జరిపించారు. 1929 వ సంవత్సరంలో బాల్య వివాహాల నిషేధచట్టం అమలు చేయబడింది. ఈ చట్టప్రకారం వధువుకు 14 సంవత్సరాలు, వరునకు 18 సంవత్సరాలు వుండాలని నిర్దేశించబడింది. కాని ఇప్పటికీ "అష్టవర్షా భవేత్ కన్యా" అంటూ కన్యావరాలు వరువుతూ, వదేళ్ళ పిల్లను పీటమీద కూర్చోబెట్టి "నాతివరామి" అని ప్రమాణాలు చేయిస్తూ, యథావకారం బాల్యవివాహాలు కొందరు జరిపిస్తూనే వున్నారు.

వర్ణాంతర వివాహాలు

అంతర్వర్ణ వివాహాలు చెల్లవని, వర్ణాలమధ్య జరిగిన వివాహాలే న్యాయసమ్మతమైనవని కొంతకాలం ఇండియాలోని కోర్టులన్నీ తీర్పులిచ్చాయి. కాని సమాజం, వ్యక్తులు, మారుకున్నకొద్దీ అంతర్వర్ణ వివాహాలు జరగుతూనే వచ్చాయి. వారి పంతరికి న్యాయం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో 1923 వ సంవత్సరంలో అంతర్వర్ణ వివాహాలు కూడా చెల్లుతాయనే చట్టం ప్యాసు చేయబడినది. అలాగే ఆర్య సామాజికుల కోసం 1937లో "ఆర్యమారేజి వాలిడేషన్ అక్టు" ప్యాసయింది. గోత్రం, ప్రవర వకటే అయినా కూడా వివాహాలు చెల్లుతాయని 1946 లో హిందూ మారేజ్ రిజిబులిటీస్ రిమూవల్ అక్టు" ప్యాసయింది.

ఒకవైపు ఇలా హిందూ ధర్మం ఎన్నో మార్పులకు వశమందగలిగినా మరికొన్ని విషయాలలో, ముఖ్యంగా స్త్రీలపట్ల వివక్షతను చూపించనే చెప్పాలి. శాస్త్ర ప్రకారం ఒక పురుషుడు ఒక స్త్రీకే భార్యగా కలిగివుండాలి కాని తరతరాలుగా వస్తున్న ఆ చారాన్ని అనుసరించి పురుషుడు రెండు లేక మూడు పెళ్ళిళ్ళు చేసుకున్నా చెల్లుబాటు అయింది. కాని, స్త్రీ ఒకేసారి వివాహమాడడానికే అర్హత కలిగివుండేది.

స్కూళ్ళలోనే కొన్ని అవివార్య వందార్థాలలో స్త్రీ పురర్వివాహం జరిపించవచ్చునని చెప్పబడింది. కాని అవధరణలో అలాంటి వివాహాలను ఎవరు జరిపించలేదు. ఒక వేళ జరిపించినా సమాజం గర్హించింది. అందుచేతనే నేమో, ఈ విషయంలో శాసనాలేవీ రాలేదు.

ధర్మశాస్త్రాలలో "పతి సహగమనం" కొంతకాలం పాటు జరిపించారు. అందరు తరగ్గి పరిపాటిగా. దాదాపు కొని కొల్లక్రమేణా ప్రజలలో అసంతృప్తి పెరిగిపోయినది అతడుణంలోనే. రాజా రామమోహనరాయ్ వంటి పెద్ద సంస్కర్తలు ఈ పతి సహగమనానికి వ్యతిరేకంగా ఎంతో కృషిచేశారు. తత్ఫలితంగానే "యాంటీ పతి రెస్యులేషన్ అక్టు" (1827) ప్యాసయింది. చితంతువు అయిన స్త్రీ మరల వివాహం చేసుకునే హక్కులభించింది. శాసన రీత్యా హక్కు లభించినా, ఆచరణలో ఈ చట్టానికి తూతూ అదరణ లభించలేదు పరికాదా వ్యతిరేకతే ఎదురయింది. ఇనుప నిదాకులనేవి హిందూ ధర్మశాస్త్రంలో ఎక్కడాలేవు. కొన్ని వర్గాలలో ఇవార్ప్రకారం జరిగినా, హిందూ "లా" ప్రకారం స్త్రీ చేసుకునే ద్వితీయ వివాహం గుర్తించబడలేదు. ఒక పురుషునికి ఎన్నిసు, వకుగురు భార్యలు వున్నప్పుడు వారిలో నీ ఒక్కరూ నిరాదరణకు గురికాకుండా "హిందూ మారేజ్ రిజిబులిటీస్ రిమూవల్ అక్టు" (1946) ప్యాసయింది.

బహుభార్యాత్వం నిషేధం

ఇలా ఎన్నటికన్నుడు కొన్ని చట్టాలు వచ్చినా, స్త్రీలకు పురుషులకు సమానమైన న్యాయం లభించలేదు కాని 1947 లో స్వాతంత్ర్యం వచ్చినతరువాత స్త్రీలకు పురుషులకోపాటు రాజకీయ, సాంఘిక, ఆర్థిక సమానత్వం లభించినవి. అప్పటికీ మించి, 1955 లో ప్యాసయిన హిందూ వివాహ చట్టం, వివాహ వ్యవస్థలోనే ఒక పెద్దమార్పు తెచ్చిపెట్టింది. ఈ చట్టం పరంగా బహుభార్యాత్వం దాదాపు అంతరించిపోయిందన్నా అతిశయోక్తికాదేమో! వివాహాలను రిజిష్టర్ చేయడమనేదికూడా అమలుకు వచ్చింది. ఆర్గనిసియల్ సెపరేషన్ అనేది దాదాపుగా స్త్రీలకు ఎక్కువ సౌకర్యాలభించింది. స్త్రీజనోద్ధరణకై తయారయిన శాసనాలలో చెప్పుకోదగిన చట్టం యిదొకటి.

వరకట్న నిషేధచట్టంకూడా ప్రకారణ పొందలేక పోయినది. ఈ చట్టం ప్యాసయిన తరువాత కొన్ని లక్షల కోట్ల వివాహాలు జరిగివుంటాయి. కాని చట్టాన్ని వ్యతిరేకించినట్లు ఒక్కటికూడా సమోదుకాలేదు. అదీగక ఏ కోర్టుఅయినా చర్య తీసుకోవాలంటే ముందుగా రాష్ట్రప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే నిబంధన వున్నది. ఈ చట్టం అమలు జరపవలసిన నిబంధనలోనే, ఎగ వేతకుకూడా మార్గం సూచించబడి వున్నది అంచేత అనేకమంది ప్రయోజనం పీమాత్రం లభించలేదు పరిగదా. ఎవరికీ కనీసం కదిలించనుకూడా లేకపోయింది. ఆడపిల్లల తల్లిదండ్రులు పడుతున్న కడగండ్లు పోవడానికి ఈ చట్టం చిరాకంత పాయంకూడా చేయలేకపోయినది. కాలక్రమేణా ప్రజలు ఈ చట్టాన్ని అదరించవచ్చునేమో కాని ఈ నాటికి వరకట్నాలతంకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో యదాతథంగా జరగుతూనే వున్నది ఇది "అక్కుదయం" అనగలమా?

దత్త స్వీకార విషయంలో కూడా స్త్రీకు చాలా అన్యాయం జరిగినది. దత్తత విషయంలో దాదాపు అన్నీ కోర్టులకు వెళ్ళిన కేసులే! మనువు, యాజ్ఞవల్క్యుడు వంటి వారు చెప్పిన సిద్ధాంతాలకు రామరాను మరొకరూపం వచ్చేసింది అవగా సిద్ధాంతాలకంటె, ఆచరణలోవున్న "కస్టమ్"ను పాటించాలనే వాదానికి ఎక్కువ బలం చేకూరింది. అంచేత దేశంలో వివిధ ఒక్కొక్క ప్రాంతంలో, ఒక్కొక్కవిధంగా న్యాయనిర్ణయం జరిగింది. కొంతమంది రాష్ట్రాలలో "లా" ఒకవిధంగావుంటే, మద్రాసు రాష్ట్రంలో మరొకవిధంగా వుండేది. ఈఅవకతవకలన్నీ 1956 లో దత్త స్వీకార చట్టం ప్యాసుకావడంతో అంతరించిపోయినవి. పురాతన హిందూధర్మశాస్త్ర ప్రకారం మగపిల్లలనే దత్తత చేసుకోవడానికి వీలుండేది. కాని ఈ చట్టప్రకారం ఆడపిల్లను కూడా "దత్తత" చేసుకోవడానికి హక్కు లభించింది. అంతేకాక ఆడపిల్లకు కూడా ఆస్తిని సంక్రమింప జేయడానికి వీలు ఏర్పడింది. వెనుకటి మాదిరిగా కాక, ఎవరి అనుమతీ లేకుండానే, ఒక స్త్రీ దత్తత చేసుకొనే హక్కు ఏర్పడింది. ఈ విధంగా యీ దత్తస్వీకార చట్టం స్త్రీ పాలిట వర ప్రసాదిని కాకుండా అనాథపైన పిల్లల పాలిట కూడా కామధేనువు వంటిది.

స్త్రీ స్వాతంత్ర్యం

"నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి" అని (మనువు మనుస్మృతి-4వ అధ్యాయం) శాసించినట్టు చెబుతూ, మన దేశంలో మొదటి నుంచి ఆర్థిక విషయాలలో కూడా పురుషునికి వున్న స్వాతంత్ర్యం స్త్రీకి లేకుండా చేశారు. కొన్ని దారికి కారణాలు కూడా స్త్రీకి తక్కువ స్థాయినివ్వడానికి దోహదం చేసినవి. కాని మధ్య యుగం దాటినతరువాత యితర దేశాల వారి ముఖ్యంగా పాశ్చాత్యుల నాగరికతా ప్రభావంవల్ల మన ఆలోచనలు మారుతూ వచ్చినవి కొన్ని సంస్కరణలు అడపా దడపా వచ్చినా, స్త్రీ పరిస్థితి చెప్పుకోతగ్గ మార్పేమీ రాలేకపోయింది. అందుకు కారణం బ్రిటిష్‌వారు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మతసంబంధమైనవి కాని, న్యాయరీత్యాగాని ఏమార్పులూ తీసుకురావడానికి జంకటమే! అయినా అక్కడక్కడ దేశంలో ఒక జాగృతి కలగనుదూసి వచ్చింది. జాతీయవాదులుకూడా మూఢత్వం వల్ల మనం వ్యవస్థలోనే ఒక విధమైన సందేహం బయలుదేరి, మనిన వర్గములకు అనుగుణంగా మారుతూవచ్చింది. 1937లో హిందూ హక్కు చట్టం వచ్చింది. రావుకమిటీ సూచనలనను పరించి 1956 లో హిందూనారసత్వ చట్టం ప్యాసయింది. ఈ చట్టంవల్ల స్త్రీకు కలిగిన ప్రయోజనాలు రెండు, ఒకటి ఆడపిల్లలకు కూడా మగ సంతతితో పాటు ఆస్తి హక్కులు లభించినవి. రెండవది భర్త ఆస్తిపై భార్యకు సంపూర్ణ హక్కులు లభించినవి. ఈ చట్టంలో యింకా కొన్ని లోపాలు లేకపోలేదు కాని స్త్రీ ప్రతిపత్తిని పెంచడానికి యీ శాసనం ఎంతగానో ఉపకరించింది. ఇది శాక్ ప్రైవాటిక్ గార్డియన్ షిప్ మెయింటెనెన్స్ ఎడాప్షన్ అక్టు, ఇంకర్వన్షిప్ రిస్ట్రెయిన్ అక్టు ప్రకారం మరికొన్ని [illegible] 1948లో మరల ప్యాసకావలసి వచ్చింది. అలాగే ఎప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్సు అక్టు ప్యాసయింది. అగ్నేయ ఆసియాలో ఇలా స్త్రీలకు సాంఘిక భద్రత చేకూర్చిన గౌరవం ఒక్క ఇండియాకే దక్కింది. మిగతా శాసనాన్నీ ఒక ఎత్తు; లేబర్‌కు సంబంధించిన శాసనాన్నీ ఒక ఎత్తు!!

మన దేశంలో ప్రజా సాంఘిక్య గణనం (1955) ప్రకారం ఒక్కటింగు హక్కు స్త్రీలకు బాలసమానాయవంగా లభించింది. 18 సంవత్సరాలు పైబడ్డ ప్రతి యువతికీ జాతి మత కులవివక్షత లేకుండా ఓటుహక్కు లభించింది. ఇది ఎంతయినా ప్రశంసింద తగ్గ విషయం! బ్రిటిష్‌వారి అక్కుదయకరమైన దేశాలలోకూడా ఎన్నో ఉద్యమాలు గడిచినవి. అదేవు స్త్రీలకు ఓటింగు హక్కు లభించలేదు.

కాపున శాసనాలనేవి లేకపోతే స్త్రీలకు ఈనాడు మన దేశంలోవున్న ప్రతిపత్తి లభించేదికాదేది నిర్వివాదాంశం. కాని దుర్వినియోగపరచడం ఉపేక్షించాక, రాత్రివేళల్లో స్త్రీలకు పని చెప్పకూడదు, 50 నుంచి పైబడ్డ అడకర్మచ్చులున్న ఫ్యాక్టరీల్లో వారిచేత పని చేయించకూడదు, కనీసం పరిశుభ్రమైన పనులలోనూ స్త్రీలను నియోగించ

ఫిల్మ్స్ డివిజన్

ఈ క్రిందివారు కావలెను

(1) ఒక మేకప్‌మాన్ : ఉద్యోగము శాశ్వతమైనది. కొనసాగించబడ వచ్చును. జీతం: రు. 210.10.290.15.320. అర్హతలు అతిముఖ్యమైనవి: ఒక ఫిల్మ్ స్టూడియోలో మేకప్‌మాన్‌గా కనీసం అయిదు సంవత్సరాల అనుభవం. మరియు ఒకరు రిటైరయినవారి వర్కిటీ మంచి స్కెచెస్ వేయగలిగి. దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత. వాంఛనీయమైనవి: [illegible] యూనివర్సిటీ లేక సంస్థ [illegible] అర్ట్స్‌లో డిప్లొమా కలిగి యుండ[illegible].

(2) ఎడిటరు ఎలక్ట్రిషియనులు : ఉద్యోగములు శాశ్వతమైనవి. కొనసాగించబడవచ్చును 1 కాపీ షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు రిజర్వుచేయబడినది. జీతం: రు. 125.3.131.4.155 అర్హతలు: అతిముఖ్యమైనవి: ఒక అర్హతగల అధికారి మంచి గ్రేడ్ I సైర్టిఫికెట్ సెక్షను కలిగియుండవలెను. మరియు ఒక పార్టీలకు పనిచేసి గాని లేక సొంతదైన ఫిల్మ్ స్టూడియోలో గాని ఎలక్ట్రిషియన్‌గా కనీసం రెండు సంవత్సరాల అనుభవం. వాంఛనీయమైనవి : ఒక గుర్తింపబడిన యూనివర్సిటీ మంచి మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత.

(3) ఒక అర్టిస్టు గ్రేడ్ II : ఉద్యోగము శాశ్వతమైనది తరువాత కొనసాగించబడవచ్చును. షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు రిజర్వుచేయబడినది. జీతం: రు. 150.5.160.3.216. అర్హతలు : అతిముఖ్యమైనవి: కమర్షియల్ ఆర్ట్, యానిమేషన్ డ్రాయింగ్స్, శాస్త్ర పత్రికలలో కార్టూనులు, డిజైనులు మరియు వివరణల మన్నుగు కళా రంగంలో కనీసం రెండు సంవత్సరాల అనుభవం. మరియు గుర్తింపబడిన అర్ట్‌స్కూలు నుండి డిప్లొమా కలిగియుండవలెను. వాంఛనీయమైనవి : గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత.

(4) ముగ్గురు బాయిలర్లు : రెండు శాశ్వత మైనవి. షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు రిజర్వుచేయబడినది. జీతం: 125.3.131.4.155, అర్హతలు: అతిముఖ్యమైనవి: గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత మరియు ఒక ఫిల్మ్‌స్టూడియోలో పిక్చర్ బాయిలర్‌గా కనీసం రెండు సంవత్సరాల అనుభవం.

(5) అర్దలీ అసిస్టెంట్ ఎడిటర్లు : ఒకటి శాశ్వతమైనది. షెడ్యూల్డు తెగలవారికి రిజర్వుచేయబడినది. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. జీతం: రు. 150.5.160.3.216. అర్హతలు. అతిముఖ్యమైనవి: ఒక గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత మరియు సినిమా ఫిల్మ్‌లను ఎడిటింగ్‌లో కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

(6) ఒక ప్రొజెక్షన్ రూమ్ అపరేటర్ : ఉద్యోగము శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. జీతం: రూ. 200.10.290.15.320. అర్హతలు: అతిముఖ్యమైనవి : గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత మరియు అర్హతగల అధికారి నుండి సినిమా ప్రొజెక్షనల్ లైసెన్సుగాని లేక సర్టిఫికెట్టుగాని లేక డిప్లొమా గాని కలిగియుండవలెను. మరియు ప్రభుత్వ విద్యాశాఖలో పనిచేసి గాని, కమర్షియల్ సినిమా హాలునందు గాని ప్రొజెక్షన్ రూమ్ అపరేటర్‌గా కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

(7) ఒక ఫిల్మ్‌పరీక్షకుడు : ఉద్యోగము శాశ్వతమైనది. షెడ్యూల్డు కులాలవారికి రిజర్వు చేయబడినది. జీతం: రు. 95.3.110. అర్హతలు : అతిముఖ్యమైనవి : మిడిల్ స్కూల్ స్టాండర్డులో ఉత్తీర్ణత. ఇంగ్లీషు, హిందీ భాషలందు మంచి నడక నైపుణ్యము. సినిమా ప్రొజెక్షనల్ లైసెన్సుగాని లేక సర్టిఫికెట్టుగాని లేక డిప్లొమా గాని కలిగియుండవలెను. మరియు ప్రభుత్వ విద్యాశాఖలో పనిచేసి గాని, కమర్షియల్ సినిమా హాలునందు గాని ప్రొజెక్షన్ రూమ్ అపరేటర్‌గా కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

(8) ఇద్దరు స్టూడియో బాయిలు : ఒకటి శాశ్వతమైనది. షెడ్యూల్డు తెగలవారికి రిజర్వు చేయబడినది. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు రిజర్వుచేయబడినది. జీతం: రు. 150.5.160.3.216. అర్హతలు: అతిముఖ్యమైనవి: గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత మరియు ఒక ఫిల్మ్‌స్టూడియోలో పిక్చర్ బాయిలర్‌గా కనీసం రెండు సంవత్సరాల అనుభవం.

(9) ఇద్దరు అసిస్టెంట్ ఎడిటర్లు : ఒకటి శాశ్వతమైనది. షెడ్యూల్డు తెగలవారికి రిజర్వుచేయబడినది. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. జీతం: రు. 150.5.160.3.216. అర్హతలు: అతిముఖ్యమైనవి: గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత మరియు సినిమా ఫిల్మ్‌లను ఎడిటింగ్‌లో కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

(10) ఇద్దరు అసిస్టెంట్ : ఉద్యోగములు శాశ్వతమైనవి షెడ్యూల్డు కులాలవారికి రిజర్వు చేయబడినవి. జీతం: రు 75.1.85 ఇబి. 2.95 అర్హతలు: అతి ముఖ్యమైనవి : హిందీ, ఇంగ్లీషు భాషలను చదువను బ్రాయను కలిగియుండవలెను. ఏదైనా ఫిల్మ్ స్టూడియో సెట్టింగ్స్‌శాలలో గాని రంగుల కాంతిపేపోలోగాని, ఇండోరియం డెకొరేటర్స్‌లో గాని పెయింటర్‌గా కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

వయోపరిమితి : 1 మరియు 3 ఉద్యోగములకు 40 సంవత్సరములలోపుగా వుండవలెను మిగతావారికి 1.11.1965 తేదీనాటికి 26 సంవత్సరాలు నిండి వుండకూడదు

షెడ్యూల్డు కులాలు / తెగల అభ్యర్థులకు వయోపరిమితి అయిదు సంవత్సరాలవరకు సడలి చదువుతుంది. కొనగింపబడిన ప్రభుత్వోద్యోగులు, మాజీ సైనికులు, నిరుద్యోగులైన స్వాతంత్ర్యకాముకులు, 1.1.1964 తేదీన గాని దానికి తర్వాతగాని పాకిస్తాన్ నుండి వెళ్ళగొట్టబడి భారతదేశానికి వలస వచ్చినవారికి తూర్పు ఆఫ్రికా దేశాలనుండి, మరియు బర్మా నుండి తిరిగివచ్చిన భారత పౌరులకు వయస్సులో కూడా ఈ సడలింపు అమలు నిబంధనలు వర్తించుకుంటుంది.

విడాకులా, కుతంత్రమా?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2—విడాకులిచ్చుకుంటున్నామని చెప్పి శాశ్వత కర్తలకు హౌసింగ్ బోర్డు నుండి విడివిడిగా ఇళ్ళను కంపారిందిన ఉదంతం నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తర సమయంలో వెల్లడైంది.

న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, శాశ్వత కర్తలకు ఇరువురికి ఇంటిని కేటాయించడం ఎలా జరిగిందన్న విషయాన్ని హౌసింగ్ బోర్డు విచారణ జరిపిస్తున్నారు.

ఇండియన్ క్రైస్తవ వివాహాల చట్టం కింద విడాకులిచ్చుకోవడానికి తాము అంగీకరించినట్లు, అందుచేత తమ నోట కుటుంబంగా కాక వేర్వేరు వ్యక్తులుగానే పరిగణించవలసినవారు వాదించారట.

అది కేవలం విడాకులేనా లేక కుతంత్రమా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా సభాపతి గొల్లున నవ్వారు.

మిడ్నాపూరు కాంగ్రెసువాదుల నిరాహారదీక్ష విరమణ

కలకత్తా, ఆగస్టు 2—మిడ్నాపూరు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. చక్రవర్తి, ప్రసిద్ధ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. కె. ధర్ మొన్నరాత్రి తమ నిరాహారదీక్షను విరమించినట్లు ఇక్కడ కాంగ్రెసు వర్గాలు తెలియజేశాయి.

జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రాథమిక సభ్యులను చేర్చించే విషయంలో జరగుతున్న అన్యాయాలను కొంగించాలని కోరుతూ వారి నిరశనవ్రతం ప్రారంభించారు.

ముఖ్యమంత్రి శ్రీ సేన్, సభ్యులు బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ రాసిన హామీల దృష్ట్యా వారు తమ నిరాహార దీక్షను విరమించారు.

ఉద్యోగములకు అన్ని విధాల అర్హులయిన అభ్యర్థుల విషయంలో కూడా ఇతర ముఖ్యమైన అంశం, వయోపరిమితి సడలింపును పరిశీలించబడుతుంది. షెడ్యూల్డు కులాలవారికి రిజర్వుచేయబడినట్టి ఉద్యోగాలకు అట్టి వారు మాత్రమే దరఖాస్తు చేయాలి.

ఎక్స్‌రిషియన్, అర్టిస్టు గ్రేడ్ II, బాయిలర్ మరియు స్టూడియో బాయ్ మున్నగు శాశ్వత ఉద్యోగాలకు షెడ్యూల్డు కులాల మంచి అర్హులైన అభ్యర్థులు దొరకనిచో, ఆ ఉద్యోగాలకు ఇతర కులాల అభ్యర్థులు కూడా పరిశీలించబడతారు.

బొంబాయిలో జరిగే పరీక్షకు గాని ఇంకా ప్రత్యేకంగా గాని టి. వీ ఇవ్వబడు, (అప్పటికాలానికి అమలులోనున్న రూల్స్ ప్రకారం షెడ్యూల్డు కులాల/తెగల అభ్యర్థులకు మాత్రం మూడవ తరగతి ఛార్జి ఇవ్వబడుతుంది.) ప్రభుత్వ పర్మిషనులో నున్న అభ్యర్థులు వారి పై అధికారుల ద్వారా దరఖాస్తు చేయాలి. ఉద్యోగములలో లేని వ్యక్తులు వారి పేర్లను ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలో నమోదు చేసుకొని, వారి ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నంబరు, తేదీ మరియు పేరును ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి చిరునామాను అప్లికేషను పారంలో పేర్కొనవలెను. ఈ వివరాలు లేని దరఖాస్తులు పరిశీలించబడవు.

ప్రతి ఉద్యోగానికి వేర్వేరు దరఖాస్తులను ఈ దిగువ నియబడిన దరఖాస్తు (ఇంగ్లీషులో (ప్రాయాలి) పారములలో" పబ్లిక్ డివిజన్ కంట్రోలింగ్, భారత ప్రభుత్వ రేడియో సమాచార మంత్రిత్వ శాఖ, 24-పార్క్ రోడ్డు బొంబాయి - 26" అన్న చిరునామాకు 16.3.1965వ తేదీలోగా అందేటట్లు పంపాలి.

దరఖాస్తు పారం

(1) పూర్తి పేరు (ఇంటిపేరు క్రింద గీతగీయాలి); (2) పోస్టల్ అడ్రస్ ; (3) పర్మనెంట్ అడ్రస్ ; (4) ఎస్. ఎస్. ఎల్. సి./ఎస్. ఎస్. సి. వర్తిపికెట్ల ప్రకారం పుట్టిన తేదీ ; (5) వివాహితులా ; (6) పుట్టిన స్థలం (రాష్ట్రం/జిల్లా/పట్టణ) (7) అభ్యర్థి షెడ్యూల్డు కులాలా, షెడ్యూల్డు తెగకు చెందినవారా అయినచో అవసరమైన పత్రాలను జుబాబుగా పంపాలి ; (8) విద్యార్హతలు ; (9) పూర్వపు అనుభవం (10) (i) అభ్యర్థి ఇప్పుడు ఉద్యోగి అవునా; (ii) అయినచో ప్రస్తుతపు యాజమాన్యంనుండి "నో అబ్జెక్షన్ సర్టిఫికెట్టును" కలిగియున్నాడా (11) ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో పేరును నమోదు చేసినచో, రిజిస్ట్రేషన్ నంబరు; (12) ఏదైనా ఇతర వివరాలు.

పైన ఉదహరించిన (4) (5) (7) (8) మరియు (9) అంశములు జుబాబుగా సర్టిఫికెట్ల నకలును ఎత్తిచూపి దరఖాస్తుతోపాటు పంపవలెను. అసంపూర్తిగావున్న దరఖాస్తులు నిర్మొహమాటంగా తిరస్కరించబడతాయి. ఇతర్యోగ్యత కలిగిన అభ్యర్థులను మాత్రమే పరిశీలనకు పిలవడమైనది.

DA-24(73)/65.

"గ్రామోద్యోగుల వారసత్వం హక్కులు పునరుద్ధరించాలి"

అసెంబ్లీలో పలువురి ఉద్ఘాటన

విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాల అభివృద్ధికి బోర్డు ఏర్పాటుకు శ్రీ లక్ష్మణదాస్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

గ్రామోద్యోగుల వారసత్వపుహక్కులను పునరుద్ధరించడానికి రాజ్యాంగాన్ని సవరించాలని అసెంబ్లీలో నేడు పెక్కుమంది సభ్యులు కోరారు.

రాయలసీమ బోర్డు, తెలంగాణా ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేసినట్టుగానే శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని శ్రీ లక్ష్మణదాస్ సూచించారు.

గవర్నర్ ప్రసంగానికి అభివందనము తెలిపే తీర్మానంపై మూడవరోజు చర్చలో ప్రసంగిస్తూ గ్రామోద్యోగుల యంత్రాంగం అనే సౌధానికి పునాదివంటివారని, అపునాదులను బలహీన పరచరాదని కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జకలాపు లక్ష్మణదాసు గ్రామోద్యోగుల కోర్కెలను గట్టిగా సమర్థిస్తూ వారు గ్రామ స్థాయిలో కేవలం ఉద్యోగులు మాత్రమేకారని గ్రామాలకి వచ్చే వతిఉద్యోగికి అన్నివిధాలా సహాయపడే ఉద్యోగులని అన్నారు.

వారి సమస్యలను పరిశీలించే విషయాలు సంఘాలు మొదలు గ్రామోద్యోగుల పదవులు గౌరవ పదవులని వారివిషయాలను సుస్థిరంగా వుంచేటట్టుచూడాలన్న విషయాన్ని గుర్తించాలని అయన ఉద్ఘాటించారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ నాగిరెడ్డి మాట్లాడుతూ "వట్టాలు చేస్తున్నది మనుష్యులేగా మనుష్యులుబాగుకోసం మనుష్యులుచేసిన చట్టాలను మనుషులు మార్చవచ్చు లెండి' అని అన్నారు

ఈనాడు చర్చలో పాల్గొన్న సభ్యులు ఆరిగేపల్లి బాపులుగారి స్థానిక సమస్యలు, వ్యవసాయ పంపుసెట్లకు కిరోసిన్ కొరత, గ్రామీణ విద్యుదీకరణలో మందకొడితనం, ఆహార పరిస్థితి, ఎడువుల సమస్య, ఎస్. టి. వేతనాలను గురించికూడా ప్రస్తావించారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి "హెచ్చుగా" వున్నదని పోవలసిన సభ్యుడు శ్రీ టి. కె. అర్కయ్య చెబుతూ "తెలుగు రాజ్య మేర్పడితే కాలి వడీకు రెడ్డి కాగడాకి కుప్పు పీళ్ళు తిరుగుతాయి గద్దే" అని తెలుగు కవి శ్రీ శ్రీ 1946లో వ్రాసిన ప్రాపక్రితమను వరలో ఉదహరించారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు ప్రత్యేక బోర్డు

రాయలసీమబోర్డు, తెలంగాణా ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేసినట్టుగానే శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని శ్రీ లక్ష్మణదాస్ సూచించారు,

శ్రీ లక్ష్మణదాస్ తన ప్రసంగంలో ఇంకా అన్నారు:

"ఈ జిల్లాలలో ప్రతి ఏడాది 90 దుర్మరణం సంభవిస్తుంది. ఈ జిల్లాలలో 30 నుంచి 40 వరదలు ప్రవహిస్తున్నవి. ఈ నదీజలాలను, వర్షపాతాన్ని పక్రమంగా వినియోగించుకొనడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను రూపొందించిన పక్షంలో ఈజిల్లాలను రాష్ట్రానికి ధాన్యాగారంగా మార్చడానికి తగినశక్తి, యుక్తులు అన్నైతులకు కలవు ఈ జిల్లాల అభివృద్ధికి ఇన్ని వనరులున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తున్నదో నాకు బోధపడడం లేదు.

"రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల స్కేళ్ళను పరిశీలించడానికి ప్రభుత్వం శాశ్వత సంఘాన్ని ఏర్పాటు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల స్థాయికి రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలను పెంచడానికి కాగల అధిక వ్యయాన్ని భరించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలి."

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు అందోళన చెందరాదని శ్రీ లక్ష్మణదాసు సలహానిచ్చారు "కార్మికుల వలె బజార్లో పడి నినాదాలు చేయడం మంచిది కాదు" అని అయన అన్నారు.

ప్రభుత్వం పట్ల సానుభూతితో వుండవలసినదిగా ఆయన ఎన్. జి. వో. లకు సలహా నిచ్చారు. "పాఠాలు సరిగా చెప్పని ఒక ఉపాధ్యాయుడు కూడా ప్రభుత్వాన్ని ఇష్టం చచ్చినట్టు విమర్శిస్తుంటేనాకు ఆశ్చర్యం వేస్తున్నది" అని శ్రీ లక్ష్మణదాసు అన్నారు.

ఎన్. జి. వోలు, ఉపాధ్యాయుల జీవన పరిస్థితులను మెరుగు పరచాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో వున్నట్లు ఆయన అన్నారు. గ్రామోద్యోగుల మరవస్థలను గురించి అయన ప్రస్తావించి, "గ్రామోద్యోగులు విలంగా దేశభక్తులు. వారే గమక శక్తి ప్రభుత్వంలో ఇన్నాళ్ళనుంచి మెరిగివుండకపోతే విలంగా గ్రామాలలో ఈ నాటికే అరాజకం వచ్చేది" అని అన్నారు అందోళనను విరమించాలని రాయలసీమ గ్రామోద్యోగులు చేసిన నిర్ణయం పట్ల హర్షం ప్రకటించారు.

నాట్లు జాప్యం వల్ల రాలబడి నష్టం

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వానిలాల్ గోపాల కృష్ణయ్య మాట్లాడుతూ, నాగార్జున సాగర్ పారంగం ప్రారంభోత్సవంలో జాప్యం, కృష్ణానదికి వీటివరదలు పెట్టడంలో 15 రోజుల ఆలస్యం కావడం వల్ల నాట్లు నెల రోజుల వెనుకకు పడినవని అంతుచేత వివరీతంగా తెగుళ్ళకు గురి కావలసి వచ్చి. ఎకరాకు దిగుబడి రెండు మంచి ఆరు బస్తాల వరకు పడిపోవచ్చునని అన్నారు.

అదే విధంగా వర్షాలు ఆలస్యంగా రావడం వల్ల మెట్టవ్యవసాయంకూడా వివరీతమైన నష్టం వాటిల్లిందని అయన అన్నారు.

గోదావరి పై బరాజ్ నిర్మాణం ప్రసక్తి గవర్నరు ప్రసంగంలో లేకపోవడం తుర్దృష్టకరమని అయన అన్నారు.

సికిందరాబాద్‌లో పొదుపు ఉద్యమం

ప్రచార సంఘం ఏర్పాటు

హైదరాబాద్ ఆగస్టు 2—సికిందరాబాద్ నగర జాతీయ పొదుపు ఉద్యమసలహాసంఘం నిన్న శ్రీ కె. ఆర్. విష్ణు అధ్యక్షతన సమావేశమై, పొదుపు పుస్తకాన్ని ప్రజలలో మరింత ప్రోత్సాహం కలగడానికి ఒక పొదుపు ఉద్యమ ప్రచార సంఘాన్ని ఏర్పాటుచేశారు.

నగరంలోని నిరుద్యోగ పరిశ్రమలలోని ప్రముఖులు, ప్రముఖ వ్యాపారస్తులను కలుసుకొని, వారి దగ్గరనుండి జాతీయపొదుపు ఉద్యమానికి తగు ప్రోత్సాహం కల్పించడానికి సంఘం సభ్యులు సంకల్పించారు.

జాతీయ పొదుపు ఉద్యమానికి ఈ నెలలో 10 లక్షల రూపాయలను సేకరించాలని సభ్యులు కార్యక్రమంలో నిర్ణయించారు.

శ్రీ శ్యామ్ అయ్యంగార్, శ్రీమతి పద్మావతి ఎ. ఇగ్గాలా, శ్రీ పతి పద్మనాభ్ మున్నగు సలహాసంఘం సభ్యులు జాతీయ పొదుపు ఉద్యమం జిల్లా అధ్యక్షులు శ్రీ ఎన్. రమణారావులు సమావేశంలో పాల్గొన్నారు.

ఒంగోలు డివిజన్ విద్యుత్ పథకం

రు 15 లక్షలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఆగస్టు 1— ఒంగోలు ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు ఈ సంవత్సరం ఒంగోలు డివిజన్‌లో 40 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని అందించడానికి 15 లక్షలరూపాయలు అర్హు చేస్తారని చెప్పారు. మూడవ ప్రణాళికలో మాస్టర్ ప్లాను క్రింద ఉన్న పనులుకూడా పూర్తిచేయవలసినదని చెప్పారు. రేపల్లె పనితీరు పనిచేసినట్లు గ్రామ విద్యుత్ పథకం 65 డివిజనుకు నాటికి పూర్తికాగలదని చెప్పారు.

విజయవాడ సేల్స్‌క్లబ్‌లో జనాభా పెరుగుదలపై ప్రసంగం

విజయవాడ, ఆగస్టు 2— స్థానిక సేల్స్ క్లబ్ సమావేశంలో "జనాభా పెరుగుదల-వాడకంద్వారా ప్రతిరుటలు" అనే విషయంపై శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణ మొన్న ఉపన్యసించారు. సమావేశం అధ్యక్షత వహించిన [illegible] మెమోరియల్ హాలులో జరిగిన ఈ సమావేశానికి శ్రీయుత ఎస్. చంద్రవర్కర్ అధ్యక్షత వహించారు. గౌరవ కార్యదర్శి శ్రీ వి. వి. మూర్తి నారాయణమూర్తి వక్తను పరిచయంచేశారు.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

వైద్యశ్రీగ్రంథేరఘురామ గుప్తగారి పర్యటన

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, పక్షవాయువు, బోదలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి.బి, డయాబెటిస్ (దక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపు నొప్పులు), నన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును,

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రు. 5/- లు.

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక : ఔషధములు తీసుకొనగోరువారు డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి, తీసుకొనవచ్చును. ఔషధమునకు అర్థరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20 ఇ అడ్వాన్సుగా చెల్లించిన మిగతా పైకమునకు ఔషధములు కంపెనీ నుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసు తీసుకోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపసు ఇవ్వబడవు.

హైదరాబాద్ : 3 మంగళ వగలు 3 గం, నుండి 4 బుధ వగలు 12 గం. వరకు శంకర్‌షేర్ హోటల్, అప్‌జల్‌గంజ్, ఫోను నెం. 41817.

కర్నూలు : 5 గురువారం రవి ప్రకాశ్ లాడ్జింగ్, ఫోన్ 800.

గుంతకల్ : 6 శుక్ర 11 నుంచి సా॥ 3 గం. బృందావన్ లాడ్జి, రీగల్‌దగ్గర,

అనంతపురం : 7 శనివారం శాంతినివాస్ రిఫ్రెషింగ్ రూమ్సు,

హిందూపురం : 8 ఆది పగ॥ 12 నుంచి 4 గం, వగ॥ నంజుండేశ్వర బిల్డింగ్స్,

బెంగుళూరు-9 : 9 సోమవారం పగలు 2 గం నుంచి సా॥ 6 తాజ్‌మహల్ హోటల్, ఫోన్ 79091.

బళ్లారి : 11 బుధవారం పగలు 1 గం, నుంచి సా॥ 6 వరకు గార్డెన్‌హోటల్, అదోని బస్ స్టాండ్ వద్ద, ఫోను నెం. 286.

ఫోన్ నెం. 22
గ్రామ్స్: "LEPSIN" (లెప్సిన్)
మార్కాపురం (P. O.)
కర్నూలు జిల్లా, (ఏ. పి.)

ఇట్లు,
మేనేజర్,
అమరజ్యోతి ప్రౌషధశ్రమ,
పి. బి. నెం. 26.

SUVARNA

పోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల సంఘం

అధ్యక్షునిగా శ్రీ జి. రామకృష్ణయ్య ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 2— పోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల రాష్ట్ర సమావేశ, ఆటవల ఇక్కడ ప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, పోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉత్సాహాన్ని పొగడ చేస్తున్న సేవను అభినందించారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. రాజన్న, కార్యవర్గపు సభ్యులు శ్రీ వి. వి. రామచారి, సమావేశం కన్వీనర్ శ్రీ ఎల్. వేణుగోపాలరావు ప్రభృతుల సమావేశంలో ప్రసంగించారు

రాష్ట్ర పోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల సంఘానికి శ్రీ జి. రామకృష్ణయ్య ఎన్నికయ్యారు. ఈ క్రింది వారిని సంఘకార్యవర్గానికి ఎన్నిక చేశారు.

ఉపాధ్యక్షులు : శ్రీయుతులు ఎమ్. వెంకటనారాయణ, ఏ. శేషారావు, కార్యదర్శి. కోశాధికారి : శ్రీ ఎల్. వేణుగోపాలరావు. సంయుక్త కార్యదర్శులు : శ్రీయుతులు కె. బ్రహ్మయ్య, ఎన్. వరసింహారావు, వి. లక్ష్మీనారాయణ.

పెత్తందారు "యథాశక్తిగా దీక్ష"

ఆంధ్రజ్యోతి లో
కొత్త సీరియల్
వచ్చే ఆదివారంనుంచి ప్రారంభం
"స్వయంకృతం"

ప్రసిద్ధ హిందీ రచయిత శ్రీ ఆరిగపూడి రమేశ్‌చౌదరిగారి హిందీ నవల "అపనీ కరణి" తెలుగు అనువాదం "స్వయంకృతం" వచ్చే ఆదివారం (ఆగస్టు 8 వ తేదీ) సంచికలో ప్రారంభమవుతుంది.

అనువాదకురాలు శ్రీమతి వానిరెడ్డి సీతాదేవి.

శ్రీ రమేశ్‌చౌదరిగారి ఇతర నవలలవలెనే ఇదికూడా హిందీలో విశేష పాఠకాదరం పొందినది. అయిదువేల ప్రతులలో మొదటి ముద్రణ అమ్ముడై ద్వితీయ ముద్రణకు రానున్నది. స్వార్థపరురాలైన ఒక స్త్రీని ప్రధాన పాత్రగా చేసి రచించిన వ్యంగ్య నవల.

ఈ సీరియల్‌ను మా పాఠకులు అభిమానించగలరని ఆశిస్తున్నాము.

ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"

కర్గిల్ రంగంలో భారత సైనికులపిరోచితకృత్యం

రక్షణ మంత్రి శ్రీ చావన్ ప్రశంస

కర్గిల్, ఆగస్టు 1—

కర్గిల్ రంగంలో భారత సేనలు విజయవంతంగా నిర్వహించిన సైనిక చర్యలు పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పాయని రక్షణ శాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ నే డిక్కడ తెలియ జేశారు.

ఈ కార్యకలాపాలలో పాల్గొన్న అధికారులను, జవానులను అభినందించడానికి ప్రత్యేకంగా ఆయన శ్రీనగర్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

పాకిస్తాన్ సైన్యాలపై మన సైన్యాలు సాధించిన విజయానికి శౌరశాలని యావత్తు దేశం హర్షిస్తున్నదని ఆయన సైనికదళాలకు తెలియ జేశారు.

సైనికులు ఈ దుర్గమ ప్రదేశాలకు మన సైన్యంలో గల విశ్వాసాన్ని పెంపొందించిందన్నారు.

మన జవానులు, అధికారుల వీరోచిత కృత్యాలను తాను పత్రికా వార్తల ద్వారా తెలిసికొన్న ప్రభుత్వం తరఫున, ప్రజల తరఫున ప్రత్యేకించి అభినందించడానికి వచ్చానన్నారు.

1962 లో భారతదేశంపై చైనా దురాక్రమణ జరిపినప్పటినుంచి పాకిస్తాన్ చైనాతో మన్నికతోగా ఉంటున్నదన్నారు.

కొద్దినెలల క్రితం పాకిస్తాన్ కచ్ ప్రాంతం దురాక్రమణ జరిపింది. అక్కడ గల భారత సైన్యాలు వీరోచితంగా పోరాడాయి. ఏది ఏమయినా పాకిస్తాన్‌కు కొంత విజయం అభించింది.

దురాక్రమణ విధానాన్ని అవలంబిస్తే భారతదేశంతో యుద్ధం అనివార్యం కాగలదని భావించి పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ యుద్ధవిరమణ సంప్రదింపులకు అంగీకరించారు.

కర్గిల్ సైనిక కార్యకలాపాలు భారతీయ సైనిక పాటవాన్ని నిర్ధారణ చేశాయని ఆయన అన్నాడు. ఇందువల్ల దురాక్రమణను పూర్తిగా అరికట్టడానికి సంబంధించిన సన్నద్ధతను పాకిస్తాన్ త్వరగా జరిపింది. ప్రస్తుతం పాక్ సైన్యాలన్నీ శాంతిగా యని శ్రీ చావన్ అన్నారు.

శ్రీ చావన్ ప్రసంగానికి ముందుగా పాకిస్తానీయుల మంచి భారత సైన్యాలు స్వాధీన పరచుకున్న పాకుగిని అయనకు చూపించారు. అందులో అనేకములైన ఆయుధాలు ఉన్నాయి. పెలిస్కోపులుకూడా ఉన్నాయి.

పాకిస్తానీయులకు వ్యతిరేకంగా దాడి నిర్వహించిన అధికారి వాడు ఆహార పదార్థాలను వీడనాడారని కూడా చెప్పారు.

"విరక్త" బహుమతులను పొందిన తెప్పైన్ రణబీర్‌సింగ్, విపాయ్ బుధసింగ్‌లకు మంత్రికి పరిచయం చేశారు.

బ్యాక్యరాజ్యసమితి మిలిటరి పరిశీలకులను కూడా శ్రీ చవన్ కలుసుకున్నారు.

సైన్యాధిపతి జనరల్ జె. ఎన్ చౌధరి ఈ సందర్శనంలో ప్రసంగించారు.

"జీతాలు పెంచాలి"

నిజాం నవాబుకు సర్వ్-ఇ-ఖాస్ ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 2— సర్వ్-ఇ-ఖాస్ (నిజాం నవాబు వ్యక్తిగత ఆస్థి) చెందిన సుమారు 500 మంది ఉద్యోగులు తమ ఇబ్బందులను గురించి నవాబుకు ఒక మెమొరాండంను సమర్పించారని మొన్న కింగ్ కోఠిపైపు ఊరేగింపుగా వచ్చారు.

కోఠి భవనం వద్ద ఈ ఊరేగింపును పోలీసులు అనివేశారు. ఒక ప్రతినిధి వర్గాన్ని మాత్రం అనుమతించారు. నవాబు ఆ ప్రతినిధి వర్గాన్ని కలుసుకోవడానికి నిరాకరించినందువల్ల వారు అధికారిని కలుసుకున్నారు. తరువాత ప్రదర్శకులు శాంతియుతంగా వెదరిపోయారు.

మెమొరాండంలో సర్వ్ ఇ-ఖాస్ ఉద్యోగుల పేర్కొన్న కోర్కెలలో ముఖ్యమైనవి జీతాలలో పెంపుదల.

టిబెట్‌లో చైనా విరంకుశ విధానం

ఢిల్లీలో వ్యతిరేక ప్రదర్శన

న్యూఢిల్లీ, ఆగస్టు 1—టిబెట్‌లో చైనా వారి విరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఇక్కడి చైనా రాయబార కార్యాలయం ఎదుట టిబెట్ స్టడీస్ కమిటీకి చెందిన 20 మంది కార్యకర్తలు నేడు ప్రదర్శన జరిపారు.

మేలురకపు బియ్యం ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 1— అధునిక సాంకేతిక పద్ధతులద్వారా బియ్యంలో మేలురకాన్ని ఉత్పత్తి చేయడం, దుబారాగా అరికట్టడం ఇవే ప్రధానాంశాలుగా మైసూరులో ఈ నెల 19 వ తేదీనుంచి బియ్యం, వాటి ఉత్పత్తుల మీద జరిగే నాలుగు రోజుల గోష్ఠిలో చర్చిస్తారని తెలుస్తున్నది.

కేంద్ర ఆహార పరిశోధక సంస్థ, భారత ఆహార పరిశ్రమల సంఘాల సంయుక్త ఆధ్వర్యాన జరిగే ఈ గోష్ఠిలో దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి పెక్కు మంది ఆహార నిపుణులు పాల్గొంటారు.

అధునిక సాంకేతిక పరిజ్ఞానం సమయోగించి వివిధ దుబారాలను అరికట్టినట్లయితే సాదాపు 11 మిలియన్ టన్నుల బియ్యాన్ని పొదుపు చేయవచ్చునని అంచనాల వల్లశేలింది.

మిల్లు ఉత్పత్తులను అభివృద్ధిపరచడం వల్ల కరమైన వాటిగా అభివృద్ధిచేయడానికి, బియ్యంనుంచి వచ్చే ఇతర పదార్థాలను సంపూర్ణంగా వినియోగించడానికి ఆధునిక పరిశోధనలద్వారా పరిశీలిస్తున్నారు.

బియ్యం బిల్లులో 10 శాతం నుంచి 15శాతం వరకు పుడగుణం, కొన్ని సూక్ష్మ జీవులవల్ల పాడై పోతున్నాయని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. నిల్వ చేయడంలో పరిమైన పద్ధతుల వినియోగించడం కారణంగాను, రవాణా వల్లను నష్టమయ్యేది చాలా స్వల్పమని తెలుస్తున్నది.

సాంకేతిక, ఆర్థిక కారణాల ప్రాతిపదికపై బియ్యంను మర పట్టడానికి పద్ధతులను పునర్వ్యవస్థీకరించే విషయాన్ని కూడా ఈ నాలుగు రోజుల గోష్ఠిలో చర్చిస్తారు.

బలవర్ధక ఆహార పథకం

సలహా సంఘంచే పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 1—బలవర్ధక ఆహారాన్ని మెరుగుపరచడానికి సంబంధించినవిషయాలను ప్రణాళికను మంగళవారం ఇక్కడనమావేశం కానున్న జాతీయ బలవర్ధక ఆహార సలహా సంఘం పరిశీలిస్తుంది.

సమావేశానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ అధ్యక్షత వహిస్తుంది. సమాచారవృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎన్. కె. దే ప్రారంభోత్సవం చేస్తారు.

కాయ ధాన్యాలు - పప్పులు - పాల అవసరాలను, అవి అభ్యమౌతున్న రీతిని వీటి రెండిటిగల వ్యత్యాసాన్ని సమకాలీనపరించి సదివు చేయడం జరుగుతుంది. రోటమ తీర్చి చేయడానికి, వాటి ఉత్పత్తిని పెంచగు పరచడానికి మార్గాలు సూచిస్తారు.

లక్షకు పైగా జనాభాగల పట్టణాలలో రేషనింగ్

ఆహార మండలాలను కొనసాగించడానికి ఉన్నత స్థాయిసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

లక్ష, లక్షకుమించిన జనాభాగల నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టాలని ఆహార విషయాల ఉన్నత స్థాయి విధాన నిర్ణాయక సంఘం నేడు నిశ్చయించింది.

నల్లబ్ర ప్రణాళికాంతం వరకైనా ఆహార రంగంలో కొరత తప్పదనే అందరి దృష్ట్యా ఉన్నత స్థాయి విధాన నిర్ణాయక సంఘం జాతీయ ఆహార విధానంపై మునాయిదా ప్రతిపాదనలను రూపొందిస్తూ త్వరలో మూడు లక్షలు, అంతకు పైబడిన జనాభా గల నగరాలలో చట్టబద్ధరేషనింగును ప్రవేశపెట్టవలసి వుంటుందని సూచించారు. ఇదే విధానాన్ని 12, 15 నెలలో లక్ష అంతకు పై బడిన పట్టణాలకు కూడా వర్తింపజేయ వలసి వుంటుందని ముసాయిదా ప్రతిపాదనలో పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రి నేతృత్వమావేశంలో ప్రసంగించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం పత్రికలవారితో మాట్లాడుతూ నేటి సమావేశం విపారమైనదని ఈ నెల అరవ తేదీన జరిగే ముఖ్యమంత్రుల వద్దలో పరిశీలిస్తారని, దాని తర్వాత కేంద్ర మంత్రివర్గంకూడా పరిశీలించిన పిదప తుది నిర్ణయం జరగుతుందని అన్నారు. కమిటీ నిర్ణయాలు సాదాపు ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రధాని శ్రీ శాస్త్రి పత్రికలవారితో మాట్లాడుతూ తెలిపారు.

ఆహార మండలాలు: యథాతథ స్థితి

ప్రస్తుతంవున్న ఆహార మండలాలను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఒక ఆహార మండలం యథాతథంగా కొంతకాలం కొనసాగించాలని మొదటి దశలో పెద్ద పట్టణాలలో రేషనింగ్ ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు.

వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయం సంఘం సహాయంతో ప్రణాళిక సంఘం రాష్ట్రాల మిగుళ, కొరతలనివయం నిర్ణయించాలని సిఫారసు చేయడం జరిగింది. అయితే ధాన్య సేకరణ విధానాలను ఆయా రాష్ట్రాలు నిర్ణయించుకొని నిర్ణయించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని సేకరించాలని నిర్ణయించారు.

ఈ సందర్భంలో ఏవైనా రాష్ట్రాలు ధాన్య సేకరణకు గుత్తాధిపత్యం వహించ సంకల్పించిన పక్షంతో ఆ విధంగా చేయడానికి ఆ రాష్ట్రానికి స్వేచ్ఛ నిచ్చారు.

వ్యవసాయ ఉత్పత్తులకు గరిష్ట ధరలను నిర్ణయించవలసివరం లేదని వ్యవసాయ వస్తువుల ధరల సంఘం సిఫారసులో ఉన్న ఆ స్థానానికి నిర్ణయసంఘం ఏకీభవించలేదు.

ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఆహార మండలంగా వుండడం దృష్ట్యా ఒక మండలంనుంచి మరొక మండలానికి ఆహారధాన్యాలు సరఫరా చేయవలసి వుండడం దృష్ట్యా గరిష్ట ధరలను నిర్ణయించవలసిన అవసరత వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ దృష్ట్యా సంఘంతో సంప్రదించిన పిదప చేయడం జరుగుతుంది.

పెద్దనగరాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడానికి ఇంకా ఒకరోజుని నిర్ణయించలేదు. పట్టణాలన్నీ దృష్టిలో వుంచుకొని దానిని నిర్ణయిస్తారు.

కరవునెల బెంగుళూరులో జరిగిన ముఖ్యమంత్రులవల, నీర్వాహక, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ఆహార విధానాన్ని నిర్ణయించడానికి ఈ సంఘాన్ని నియమించారు.

వచ్చే 12 నుంచి 15 నెలల వరకు సాధారణ ఆహార విధానంపై నిర్ణయించడానికి ఉన్నత స్థాయి ఆహార విధాన నిర్ణయ సంఘం కేంద్రీకరించవలసి, కాని విధానానికి సంబంధించిన సూచనలను చేసినది శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఉన్నత స్థాయి సంఘం సమావేశానికి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, సౌరాష్ట్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మద్రాసు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి తరఫున ఆహార శాఖ మంత్రి హాజరయ్యారు.

వీరితోపాటు కేంద్ర హోంమంత్రి శ్రీ నందా, అర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా, ప్రణాళిక సంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, కేంద్ర అర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగత్, కొన్ని రాష్ట్రాల ఆహార మంత్రులు కూడా హాజరయారు.

రేషనింగ్ అవసరమైన వ్యయాలను కేంద్రం భరించాలని రాష్ట్రాల ప్రతినిధులు ఏకగ్రీవాభిప్రాయం వ్యక్తపరచారు. దానివల్ల పాలిత ఆయా పట్టణాలలోని జనాలో తలసరిగా రెండుమంచి రెండున్నర రూపాయల వరకు వ్యయం కాగలదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

చిన్న పట్టణాలలో రేషనింగ్

"పారిశ్రామిక కార్మికులు అధికంగావున్న ప్రాంతాలలో" అయిన పేరా, లక్షజనాభావున్నగల ఇతర పట్టణాలలో లాంచనప్రాయంగా రేషనింగ్ ప్రవేశ పెట్టాలని కూడా సిఫారసు చేయడం జరిగినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

రోజుకు తలవరి 12 బొమ్మల బియ్యం, గోధుమ రేషనింగ్ ప్రవేశపెట్టిన నగరంలో పనిచేస్తారు. లాంచనప్రాయంగా రేషనింగ్ ప్రవేశ పెట్టినచోట్ల కనీసం తలవరి 12 బొమ్మల ఆహార ధాన్యాలను లక్షకుమించిన జనాభాగల నగరాలకు వర్తిస్తుంది.

బియ్యం అధికంగా వినియోగించే ప్రాంతాలలో రోజుకు ఎనిమిది బొమ్మల బియ్యం సప్లయిచేస్తారు.

అపరాల సప్లయి

అపరాలపై ఎట్టి ఆంక్షలు వుండరాదని సిఫారసు చేశారు. ఉలవలు, మినుములవంటి రాటి విషయంలోకూడా ఆంక్షలు వుండరాదని అభిప్రాయం వెలిబుచ్చారు.

ఆహారపరిస్థితిని ఎదుర్కొనడానికి గల వివిధ ప్రత్యామ్నాయ మార్గాలను గత రెండురోజులలో తాము పరిశీలించామని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. తదుపర్త ప్రణాళికాంతం వరకు కొరత కొనసాగుతుందనే దృష్ట్యా పరిశీలించడం జరిగిందన్నారు.

దోపవర్తక స్థాయిలో ప్రభుత్వ వాణిజ్య గుత్తాధిపత్యానికి సంబంధించి ప్రశ్నను సంఘం వారు పరిశీలించారని దానిని రాగా పర్యిందామని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

మిగుళ మొత్తాన్ని యావత్తు సేకరించి నియోగదారులకు పరిమాణ ప్రాతిపదికపై సంపంచేయడం సిద్ధాంతీకరణ సంబంధమైన అవరణకు సంబంధించిన చిక్కులు చాలా ఉండగలవన్నారు.

తెలుగు, ఉర్దూలపై చిన్నచూపు

శ్రీ వావిలాల విమర్శ

(ఆంధ్రజ్యోతి "ప్రతినిధి")

హైదరాబాద్, ఆగస్టు 2. ప్రాంతీయ భాషలైన తెలుగు, ఉర్దూ భాషలపట్ల రాష్ట్ర గవర్నర్‌కు సీమాత్రం అవరణ ఉన్నట్లుగా గోచరించడం లేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

గవర్నర్ ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానంపై ప్రసంగిస్తూ రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు తెలుగు, ఉర్దూ పత్రికలకు చెందిన ప్రతినిధులను గవర్నర్ ఆహ్వానించక పోవడంవారికి అభిమతమైన అదరణ లేదని వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఈ విధంగా పిలవకపోవడం ఆ యా భాషలను అగౌరవ పరచడమౌతుంది. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పవలసి ఉంటుంది" అని అన్నారు.

శ్రీ ఎస్.పి. చోప్రావృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 2— ఎగుమతి, దిగుమతుల రిజ్యూటీ చీఫ్ కంట్రోలర్ శ్రీ ఎస్.పి. చోప్రా నిన్న మద్రాసు నుంచి రాగానే పాలం విమానాశ్రయంలో దివిపోయాడు

విమానం నుంచి బయటకువచ్చి విమానాశ్రయం భవనంవైపు వస్తున్నప్పుడు ఆయన పడిపోయి మరణించారని తెలుస్తున్నది.

ఎగుమతి దిగుమతుల చీఫ్ కంట్రోలర్ అధికారులో విధాన విభాగానికి ఆయన అధినేతగా పనిచేస్తున్నారు. ఎఫిమ్ పథకం సమావేశాలకు హాజరుకావడానికి మద్రాసు వెళ్ళారు ఆయన వయస్సు 52 సంవత్సరాలు.

ప్రతిపక్షాల వైఖరిపై కాంగ్రెసు అధ్యక్షుని నిశిత విమర్శ

వెల్లూరు, ఆగస్టు 1—

కాంగ్రెస్‌పార్టీని గద్దెనుంచి దింపడానికి విభిన్నమైన మౌలికసిద్ధాంతాలుకల ప్రతిపక్షాలు అక్రమకూటంగా ఏర్పడి నాయని, సాంఘిక, అర్థిక అసమానతను రూపుమాపడానికి తమ పార్టీ అంకితమైందని అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మొన్న కాయి నాదపురంలో నెహ్రూ స్మారక మందిరానికి ప్రారంభోత్సవంచేస్తూ తెలియచేశారు.

మలతత్వ, విచ్ఛిన్నకర శక్తులను ఎదిరించడానికి ప్రజల సమైక్యతలో ఎట్టి అలసత పనికి రాదని ఆయన హెచ్చరించారు.

సామ్రాజ్యవాదులు తమ అస్త్ర పాదనకు జాతి వివక్షతను, బలీయమైన ఆయుధంగా ఉపయోగించేవారని అన్నారు. జాతి వివక్షత తాము వ్యతిరేకమనని ఒకప్పుడు చెప్పుతూ వచ్చిన కమ్యూనిస్టులు, చైనా కమ్యూనిస్టులు మంచి పాఠాలు నేర్చుకుని, ఆసియా రాజ్యాలలో జాతి వివక్షతను పురికొల్పుతున్నారని ఆయన అన్నారు.

ఈ ప్రమాదాన్ని ఇక్కడ ప్రజలు గుర్తించాలని, విద్రోహ కరిదారణలను అణిచివేయాలని అయన అన్నారు.

"నేడు మనం ఒకటిగా ఉన్నాం. కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడాలి" అని అయన అన్నారు.

కచ్ ఒప్పందానికి వ్యతిరేక ప్రదర్శన

ఇండోర్, ఆగస్టు 1— నగర మునిసిపల్ పరిషత్తులో ఊరేగింపులు, బహిరంగ సభలు జరపరాదని నిషేధిస్తూ నేటి ఉదయం జిల్లా మేజిస్ట్రేట్ జారీచేసిన 144వ సెక్షన్‌ను ఉల్లంఘించినందుకు, కొట్లాటలలో పాల్గొనినందుకు నేడు పోలీసులు 44 మందిని అరెస్టుచేశారు.

ఈ ఉపద్రవకరమైన పరిణామాలకు అనుబంధంగా ఉండుంది. కచ్ ఒప్పందానికి వ్యతిరేకంగా సంయుక్త పోరాటపు పార్టీవారు సమ్మెచేయాలని చేసిన పిలుపు నినదించిన నగరంలో పెక్కుచోట్ల రాళ్ళు రువ్వడంవంటి అల్లరులు జరిగాయి.

ఒరిస్సా నదుల వరదలు

కటక్, ఆగస్టు 1—భారీవర్షాల కారణంగా ఒరిస్సాలో వరదలు పొంగి ప్రవహిస్తున్నాయి. సువర్ణరేఖానది ప్రమాద స్థాయి దాటిందని అధికార ప్రతినిధి మొన్న తెలియజేశారు.

వైతరణి, బ్రాహ్మణి నదులు ప్రమాద స్థాయినిదాటి ప్రవహిస్తున్నాయి. వలాంది నదికి వరద వచ్చింది. మహానది ప్రమాదస్థాయికి తక్కువగానే ఉంది.

వ్యవసాయ కూలీల జీవన ప్రమాణాల పెంపుదలకు చర్యలు

—ఢిల్లీ గోష్ఠిలో ఉపరాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

దేశ సత్వర ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ కూలీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, వారు అనుభవిస్తున్న సాంఘిక అసమానత్వాన్ని తొలగించడం ప్రధాన కర్తవ్యమని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నే డిక్కడ తెలియజేశారు.

దేశంలోగల కార్మికులలో వ్యవసాయ రంగంలోని కూలీలు అధికంగా ఉన్నారన్నారు. 1961 నాటికి వీరు మూడు కోట్లకు పైనే ఉన్నారు. అభివృద్ధితో కూడిన సమకాల గ్రామీణ అర్థిక వ్యవస్థలో సమాజంలోని దిగువ వర్గాలు ప్రత్యేకించి వ్యవసాయ కూలీలు మిగిలినవారితో సరిసమాన స్థాయికి సత్వరంగా తీసుకురావడానికి తగిన పరిస్థితులను నెలకొల్పాలన్నారు.

వ్యవసాయ కూలీలకు సంబంధించి ఏర్పాటుచేసిన అఖిలభారత గోష్ఠికి ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు.

గ్రామీణ ప్రాంతాలలోగల అంగబలం సమకూరడం ఉపయోగించుకునే ప్రాతిపదికపై వ్యవసాయాన్ని అభివృద్ధి చేయకుండా, స్థానిక వనరులను అధికంగా వినియోగించుకొనడంద దేశం త్వరితగతిని అర్థికాభివృద్ధిని చేకూర్చుకొనలేదని గత మూడు ప్రణాళికల అనుభవం స్పష్టపరస్తున్నదని ఆయన అన్నారు.

వ్యవసాయ కార్మికులుగల సాధక బాధకాలను ఆయన వివరించారు. జనాభా పెరుగుదలవల్ల వీరి సమస్యలు గురుతరమవుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

వ్యవసాయ కూలీల సమస్యలు తగ్గి పరిష్కారం ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటున్నది.

వేతనాలు, పని విషయాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్నారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని నిరుద్యోగ సమస్యను దీర్ఘకాలంగా అనేకమైన పథకాల ద్వారా పరిష్కరించాలన్నారు.

ప్రణాళికల సమపరించి వివిధ పథకాలను సమన్వయ మార్గంలో అమలు జరిగే విధంగా చూడడం గ్రామీణ ప్రాంతంలో ఉద్యోగ పరిష్కారానికి ఒక మార్గం కాగలదన్నారు.

వ్యవసాయ కూలీల స్థితిగతులను ప్రస్తావిస్తూ ఉట్టాణా చేయడంవల్ల పరిస్థితులు మెరుగు కాగలవని, పట్టిద్దంగా వాటిని అమలు పరచడంవల్ల పరిస్థితి చేకూరగలదని ఆయన అన్నారు.

భూమిలేని కూలీలకు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం, గ్రామీణ పరిశ్రమల సంపాలను ఏర్పాటు చేయడం, సమాజాభివృద్ధి పథకాలు అమలు జరపడంవంటి చర్యలు ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్నదన్నారు.

ప్రణాళికలో విద్యను సంస్కృతిని పెంపొందించడంపై శ్రద్ధవహించాలన్నారు.

వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులపై పరిశీలనజరపడంలోగల ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు.

సంజీవయ్య ప్రసంగం

గ్రామీణ కార్మికులకు ఆర్థిక సాంఘికపరిస్థితులను మెరుగుపరచడంలోగల చిక్కులను తొలగించడానికి అందరు కృషి చేయాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ కూలీలు అధికంగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న పథకం కార్యక్రమాల ప్రయోజనాలు ఎక్కువగా పరిశ్రమం కార్మికులకు లభిస్తున్నాయన్నారు.

వ్యవసాయ కూలీలు సమస్యలతంగా లేక పోవడం ఇందుకు కారణంగా వివరించారు.

గ్రామీణ కూలీల సమస్యలను ఆయన ప్రస్తావించారు.

వీరి కూలిని సత్వరంగా పునర్వ్యవస్థీకరించాలని, కొన్ని ప్రాంతాలలో ఒక రూపాయి కన్నా ఎక్కువ కూలి ఇస్తున్నారని అన్నారు.

కూలీల కనీస అవసరాలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.

వ్యవసాయ కూలీలకు సంబంధించిన ఉపాధి సమస్యలపై ఆయన తన స్వాగతోపన్యాసంలో ప్రసంగించారు.

చిన్నశింగమాల ప్రాథమిక పాఠశాల

నూతనభవనానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, ఆగస్టు 2—కాళహస్తి సంస్థానం పరిధిలో చిన్నశింగమాల గ్రామం ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి మునిసిపల్ అధ్యక్షులు శ్రీ అర్. పి. మాధవరావు ఇటీవల ప్రారంభోత్సవంచేశారు. తొట్టంచేడు సమితి ప్రెసిడెంట్ శ్రీ ఎ. రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సంస్థానాధిపతి అధ్యక్షులు శ్రీ ముసిరెడ్డి జనార్దనులకుస్వాగతం పలికారు. శ్రీయుతులు రామకృష్ణారెడ్డి, నరసింహారావు, మాధవరావు ప్రాథమిక విద్యాభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు. శ్రీ చిన్నరామిరెడ్డి గ్రామస్థుల పరిస్థితులు వివరించారు.

కె. ఓ. మల్లవరం పాఠశాలలో ఆరవ తరగతి ప్రారంభం

పెద్దాపురం, ఆగస్టు 2—అన్నవరం సంస్థానాధిపతి సమితి చేపడిన కె. ఓ. మల్లవరంలోని జూనియర్ బేసిక్ స్కూల్‌లో ఇటీవల ఆరవ తరగతికి గ్రామసంస్థానాధిపతి అధ్యక్షులు శ్రీ వల్లమిరి సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేస్తూ, ఈ పాఠశాల అభివృద్ధికి మూడు ఎకరాల భూమిని త్వరలోనే సమకూర్చగలమని హామీనిచ్చారు. సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ బి. ఎన్. సూర్యారావు ప్రసంగించారు. కళాశాల డి.డి.ఓ. శ్రీ తటవర్తి సత్యనారావు అధ్యక్షత వహించారు.

పెదపూడిలో అప్పర్ ప్రయిమరీ పాఠశాల

మొవ్వ, ఆగస్టు2 —కృష్ణా జిల్లా మొవ్వ సంస్థానాధిపతి సమితి పెదపూడి గ్రామంలో సమితి అధ్యక్షులు శ్రీ కాళ వెంకటస్వామి ఇటీవల అప్పర్ ప్రయిమరీ పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపారు. సర్పంచు వి.డి.ఓ. శ్రీ నెమ్మాని నారాయణ అధ్యక్షత వహించారు. సర్పంచు శ్రీయుతులు వి. అర్జున్ పాల్, కృష్ణమూర్తి, రాంబాబు, మాచుపాడి వెంకటేశ్వరరావు పూర్ణచంద్రరావు చెన్నకేశవరావు, నీలాస్వామి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేశ్వరరావు, వి.ఎల్, రక్షణ శ్రీ సత్యానందం ఏర్పాట్లు గావించారు.

చిర్నోముల పాఠశాలలో ఏడవ తరగతికి ప్రారంభోత్సవం

చిర్నోములు, ఆగస్టు 2 — అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లక్ష్మీనేని వరదయ్య ఇక్కడి పాఠశాలలో ఇటీవల ఏడవ తరగతికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు పంచాయతి ప్రెసిడెంట్ శ్రీ శాకమూరి వెంకయ్య అధ్యక్షత వహించారు. అన్నమయ్య సమితి అధ్యక్షులు శ్రీ సామినేని ఉపేంద్రయ్య సభకు ప్రారంభించారు. శ్రీ శాకమూరి సూర్యప్రకాశరావు శ్రీ శాకమూరి నారాయణ ఉపన్యసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉల్లి వీరయ్య నివేదిక సమర్పించారు. తదనంతరం శ్రీ బోడిపూడి వెంకయ్య అల్పాహారమిచ్చారు చేశారు.

తిరుపతిలో రష్యా చలనచిత్ర వారోత్సవం

తిరుపతి, ఆగస్టు 2— సోవియట్ చలనచిత్ర వారోత్సవ ప్రదర్శనానికి రష్యా సాంస్కృతిక సంబంధాల అధికారి శ్రీ యుర్, ఎఫ్ఎంకో నిన్న యిక్కడ ప్రారంభోత్సవం చేశారు. "భారతదేశంతో రష్యా అర్థిక పరిశీలనం" అనే విషయానికి సంబంధించిన ఫోటో ప్రదర్శనగానూ ఈ ఉత్సవంలో భాగంగా ప్రదర్శించారు. మిహాయిలోవ్ నెహ్రూ మీద తయారుచేసిన "గ్రేట్ మెన్ ఆఫ్ ఇండియా" అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ప్రదర్శించారు.

రిచర్డ్ నిక్సన్ సూచన

న్యూయార్క్, ఆగస్టు 2— ఉత్తర వియత్నాం ఓడరేవు హైఫాన్‌కు యుద్ధ సామగ్రి వెళ్ళకుండా నౌకలను అడ్డుకట్టాలని అమెరికా మాజీ వైస్ ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ మొన్న సూచించారు:

ఉత్తర వియత్నాంకు బ్రిటన్, తదితర స్వేచ్ఛా దేశాలకుంటి ఎట్టి సామగ్రి వెళ్ళకుండా నిరోధించాలని ఆయన సూచించారు.

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లా
రిటైర్ స్టేషన్ అసిస్టెంట్స్
రిక్రూట్ మెంట్ - 1965.

రిటైర్ స్టేషన్ అసిస్టెంట్ల కేడర్‌కు రిక్రూట్ చేయుటకు దరఖాస్తులు కోరబడుతున్నవి. జీతం:. 150-5-160-8-240-ఇబి-8-280-10-300 కాకపామాన్యులవెన్నులు.

అర్హతలు:. ఏకీకృత. మాథమెటిక్స్‌లో 40 శాతానికి తక్కువ మార్కులు కాకుండా ఇంటర్మీడియట్‌గాని తత్సమాన పరీక్షగాని గుర్తింపబడిన ఏ యూనివర్సిటీలో నలుగురు మూడేళ్ళ డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరంగాని. గుర్తింపబడిన ఏ యూనివర్సిటీలోనయినా ఏకక్ష్య మాథమెటిక్స్ పట్టభద్రులుగా ప్రీ ఇంజినీరింగ్ పరీక్షగాని గుర్తింపబడిన యూనివర్సిటీ ప్రధానంచేసే ఏ ఉక్క ఇంజనీరింగ్ డిప్లొమాపరీక్షగాని ఉత్తీర్ణులయి వుండవలెను.

వయస్సు:. 1.1.65 నాటికి 18 యేళ్ళకు లోపుగాని 24 ఏళ్ళకు మించిగాని వుండరాదు షెడ్యూల్డ్ కులాలు, తెగల అభ్యర్థుల విషయంలో గరిష్ట వయోపరిమితి అయిదు సంవత్సరాల వరకు తగ్గించబడుతుంది అభ్యర్థులకు ఇచ్చిన సూచనలో వివరించబడిన కొన్ని తరగతులవారికూడా గరిష్ట వయో పరిమితి సడలింపబడుతుంది

ఎన్నిక:. షెడ్యూల్డు కులాలవారికి-తెగలవారికి గల రేటాయింపులకనుబట్టి ఇంటర్ మీడియట్‌గాని తత్సమాన పరీక్షయందుగాని పొందిన మార్కులు, ఉన్నత విద్యార్హతలకు పోస్టర్సునాకు ఇవ్వబడిన బోనస్ మార్కులను బట్టి లభిన అభ్యర్థులను అర్హతక్రమంగా ఎన్నుకోవడం జరుగుతుంది. శిక్షణ:. ఎన్నికయిన రిటైర్ స్టేషన్ అసిస్టెంట్ అభ్యర్థులకు 8 మాసాలపాటు శ

పారస్వతం ద్వారా జీవితానికి వెలుగు

విజయపురి, ఆగస్టు 2 — నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి సమావేశం నూపరింపెండింగ్ ఇంజనీర్ శ్రీ కె రామబ్రహ్మం అధ్యక్షతన మొన్న జరిగినది. శ్రీ వి. వి. ఎల్. నరసింహారావు సమావేశంలో ప్రసంగిస్తూ "సంస్కృతి జీవనవిధానానికి ప్రతిబింబం. వేషభూషణ, కట్టుబాట్లు, ఆహార వ్యవహారాలు మనిషి మానసిక ఔన్నత్యాన్ని సూచిస్తాయి. బియమంద్ర ప్రవర్తనకి బలం చేకూరుతుంది. సంగీతం, చిత్రలేఖనం, నృత్యం తదితర లలిత కళలు సాంస్కృతిక సౌధాలను వెదజల్లుతాయి. జీవితానికి కొత్తవెలుగు ప్రసాదించే సారస్వతమే సంస్కృతికి చిహ్నం కాగలుగుతుంది" అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం
నోటిఫికేషన్

ఈ దిగువ సెప్టెంబరులో జరగవలసిన పరీక్షలు వాటికెదురుగా పేర్కొన్న తేదీలందు ప్రారంభ మవుతాయి. పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు, వారు ఎన్నికచేసుకున్న పరీక్షా కేంద్రాలకు మూడు రోజుల ముందుగానే చేరుకొని, ఆ కేంద్రం నూపరింటెండెంటుకు పరిచయపత్రం ఐడెంటి ఫికేషన్ సర్టిఫికెట్లను చూపి హాల్ టిక్కెట్లను స్వయంగా పొందవలెను.

మెట్రిక్యులేషన్ ఓరియంటల్ సైన్స్ బి.ఏ.,(ఓఆర్) గ్రాజువేషన్ బి.యస్.సి.(ఓఆర్) మరియు బి.కాం(ఓఆర్) గ్రాజువేషన్	13.9.1965
బి.ఏ., బి.ఎస్.సి బి.కాం. (రిజిస్ట్రేషన్ రెగ్యులేషన్స్)	6.9.1965
మొదటివంతత్సరాంతమునకు	
బి.టి., రెండవ వంతత్సరాంతమునకు	11.9.1965
ప్రీయూనివర్సిటీ బి.ఎ, బి ఎస్ సి, బి.కాం (న్యూరెగ్యులేషన్స్)	13.9.1965
	6.9.1965

(బై ఆర్డర్)
యూనివర్సిటీ ఆఫీసు వాలేరు
తి. 28.7.65 — పి.వి.వి శేషగిరి రిజిస్ట్రార్

వర్గీకృత ప్రకటనలు

కావలెను

గుంటూరు జిల్లా పాలపర్తి (P. O) శ్రీ నారాయణ హైస్కూలునకు 1. సైన్సు B.Sc, B.Ed., (లెక్కలతో). 1. రెండవ గ్రేడు తెలుగుపండితుడు, 1. డ్రాయింగు టీచరు వెంటనే కావలయును. పూర్తి అర్హతలుగలవారుమాత్రమే దరఖాస్తులు చేయవచ్చును.
— కరస్పాండెంటు

ప్రకటన

గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకాకు సంబంధించిన యర్జర్ల గ్రామ కాపురస్తులైన అయిన కొత్త వీరయ్య భార్య పేరమ్మ తన్నరుతకు షుమారు వయస్సు 75 సంవత్సరములు కాబట్టి నా భర్తకు మతి స్థిమితము లేకుండ కమక యీ వున్న ఆస్తి మొత్తము యితరులకుచేయదలచినారు. గమకయీ ఆస్తి మొత్తం లోగడ నేను నా భర్తఅయిన కొత్త వీరయ్యకంటె పెంచుకొన్న కుమారుడు చుంచు వెంకటనుబయ్యకు, నాకు దక్కవలసినదంతయు చెల్లరాదు కాబట్టి యీందు మూలముగా తెలపడమయినది. యీ ఆస్తి వారసులు గూడ చెల్లరాదు యిందుమూలముగా తెలపడమైనది.
అయిన : చేయరాక, కొత్త పేరమ్మ.

పెండరు నోటీసు

రామచంద్రపురం మున్సిపాలిటీ

రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిలయాక్టు మానవమువగలప్రాథమికపాఠశాలలకుకర్రీలు, బ్రాయర్లు, నేలపీటలు మరియు బెంచీలు సరఫరు చేయుటకు గాను ది 17.8.1965 వ తేదీ మంగళవారం సాయంత్రం గం.4.00ల వరకు మున్సిపల్ సెక్రటరీ వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. స్పెసిఫికేషనులు యితర వివరములు మున్సిపల్ ఆఫీసు పని చేయు వేళల పొందవచ్చును. మున్సిపల్ ట్రజరీలో రు 1.00 చెల్లించి టెండరు షెడ్యూలు పొందవచ్చును. దరావతు సొమ్ము రు 150/-.

(సం) ఆర్. రామారావు, సెక్రటరీ,
రామచంద్రపురం మున్సిపాలిటీ.

పెండరు

విజయవాడ తాలూకా చినపులిపాక గ్రామ పంచాయతీలో యీ దిగువ పర్కు చేయుటకు గాను సీల్డు టెండర్లు ది. 16.8.65 వ తేదీ సాయంత్రం 4.00 గంటలవరకు గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు గారిచే పంచాయతీ ఆఫీసువద్ద తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 5.00 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరవబడును. దరావతు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పని చేయుకాలములో తెలుసుకొనవలెను.

పర్కు పేరు : కన్వర్షన్ ఆఫ్ పంచాయతీ ఆఫీస్ బిల్డింగ్ ఎట్ చినపులిపాక.
ఎస్టిమేటు మొత్తం : రు. 5000/-
దరావతు మొత్తం : రు. 250/-
ప్రెసిడెంటు,
పంచాయతీబోర్డు, చినపులిపాక.

తైచుంగ్ నేటివ్-1 పట్ల బళ్లారిలో ఆసక్తి

"మూడు టన్నుల క్లబ్" ఆదర్శంగా ఆంధ్ర రైతు సంఘం స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బళ్లారి, ఆగస్టు 2—

ఇటీవల విజయవాడలో స్థాపించిన "మూడు టన్నుల క్లబ్" ఆదర్శంగా ఇక్కడ మొన్న "ఆంధ్ర రైతు సంఘం" స్థాపించారు.

సంఘం అధ్యక్షులుగా శ్రీ కామినేని అక్కణ్ణరావు, కార్యదర్శిగా శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు, మరి 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సంఘానికి సంకేతిక సలహాదారుగా తుంగభద్ర ప్రాజెక్టు రిటైర్డు అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వి. రామయ్య వ్యవహరిస్తారు. ఈ సంఘం స్థాపనకు శ్రీ కె. విశ్వేశ్వరం తీవ్ర కృషి గావించారు.

బెంగుళూరు "ఎఫ్" పరిశోధన కేంద్రం నుంచి "తైచుంగ్ నేటివ్-1" వరి వంగడం తెచ్చి ఈ సీజన్‌లోనే ఉత్పత్తికి పిలుపు నిచ్చారు.

బ్లాక్ మార్కెట్టు అరికట్టి సకాలంలో ఎరువులను పద్ధతి ప్రకారం పద్ధతిలో అందచేయవలసిందిగా మైసూర్ రాష్ట్ర ప్రభుత్వానికి పిలుపు ఇచ్చారు.

ప్రయోగ క్షేత్రాలను నిర్వహించి, అధికోత్పత్తి సాధించడమే "ఆంధ్ర రైతు సంఘం" స్థాపన ముఖ్యోద్దేశమని పిలుపు స్పష్టం చేశారు.

కాకినాడ లయన్సు క్లబ్బు కృషి

బాలవాటిక, ధర్మ వైద్యశాల స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 2—కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ లెక్చరర్ శ్రీ యం. సత్యరాయుడు కాకినాడ లయన్సుక్లబ్బు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ ఎన్. కృష్ణమాచార్య కార్యదర్శిగా "అనందమహల్"లో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ టి.వి.రంగారావు అధ్యక్షత వహించారు.

లయన్ రమణమ్ నూతన కార్యవర్గపు బాధ్యతలను చదివి వినిపించిన తరువాత కొత్త కార్యవర్గాన్ని ప్రతిష్ఠాపించారు. ఈ సందర్భములో జిల్లాకలెక్టరు శ్రీ యం. అనకపల్లా పయిందే "అనందమహల్"లోయన్స్ క్లబ్బువారి పిల్లల పార్కుకు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రయూనివర్సిటీ మాజీవైస్ చాన్సలర్ శ్రీ ఎక్కిరాల సుబ్బారావు అధ్యక్షతన బహూకరించిన 1500రూ తీసుకోవలసినదిగా శ్రీ ఎన్. కృష్ణయాచార్య కలెక్టర్ అనకపల్లా వయిదును కోరారు. కలెక్టర్ ఆ క్లబ్బును క్లబ్బు అధ్యక్షులు శ్రీ సర్వారాయుడుకు అందజేశారు.

క్లబ్బు తరపున ఇటీవల కాకినాడలో అగ్నిప్రమాదానికి గురియైన బాధితులకు అందజేయవలసినదిగా క్లబ్బు కార్యదర్శి శ్రీ విజయ చార్యర్ 116 రు. కలెక్టరుకు అందజేశారు.

శ్రీ వి. వి. సుబ్బారావు, శ్రీ వి. సుబ్బారావు లయన్ సూతన వధ్యుడుగా లయన్ రఘుపాము నియమించారు. శ్రీ సర్వారాయుడు లయన్ కృష్ణ సేవలను గురించి వివరించి వర్గిజల సహకారాన్ని అర్థించారు. కలెక్టర్ తన వ్యాసంగంలో లయన్స్ క్లబ్బు రోటరీ క్లబ్బుకు పోటీపడి సమేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ముఖ్యంగా మహాత్మమ్మ ఎండోమెంటు ట్రస్టు ప్రజాసేవచేయడానికి లయన్స్ క్లబ్బుతో సమైక్యంకావడం కుదుట డాక్టర్ అక్కిరాజు సుబ్బారావు హర్షం ప్రకటించారు. కళుర్రోగ సంబంధమైన ప్రత్యేక చదువులకు గాను ఈ ట్రస్టు ఒక స్కాలర్‌షిప్ ఇస్తుందని డాక్టర్ సుబ్బారావు చెప్పారు. శ్రీ యం. వి. కాప్రీ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే వారికి నెలకు 25 రూపాయల నుంచి 250 రూపాయల వరకు ఈ ట్రస్టు విద్యా వేతనాలు ఇస్తుందని చెప్పారు. పిఠాపురం మహారాజా వారు స్థాపించిన అనాథ శరణాలయాన్ని లయన్సుక్లబ్బువారు పునరుద్ధరించవలసిందిగా కోరారు.

త్రిపురి తరపున కాకినాడ రోటరీ క్లబ్బు మాజీ అధ్యక్షులు డాక్టర్ వి. వి. ఎస్. రాజు లయన్సు క్లబ్బును అభినందించారు. రోటరీ క్లబ్బు తరపున క్లబ్బు అధ్యక్షులు. అంధ్రపాలిటెక్నిక్ ప్రిన్సిపాలు శ్రీ సి. బి. ఎస్. పి. కర్ణ లయన్సుకు అభినందించారు.

కొత్త అప్పారావు ప్రజాకవి లయన్సుక్లబ్బు ఎక్కువ సేవ చేయడానికి అర్థిక సహాయం చేయవలసిందిగా కోరారు.

లయన్ రఘూరాం ప్రసంగిస్తూ లయన్స్ అంతర్జాతీయ సంస్థలో 81 లక్షల సభ్యులు ఉన్నారనీ స్వాతంత్ర్యము, బుద్ధి సూత్రాల ఆదర్శంగాగల సంస్థ ప్రపంచములో ఇదొక్కటేనని చెప్పారు. ప్రపంచములో సమైక్యతను పాదించుటకు జాతీయగీతాన్ని క్లబ్బు పరిధిగా ప్రచారం చేయాలని చెప్పారు. ఇటువంటి నియంత్రణ వద్దకుల ప్రచారం. ఎన్నికలలో ప్రతి ఓటరు తప్పకుండా తన ఓటును వేసే అలవాటును ప్రోత్సహించడానికి క్లబ్బు ప్రచారం చేయాలన్నారు.

రాష్ట్రంలో మొదటి పశుగణాభివృద్ధి పాఠశాల

మండపేటలో ప్రారంభం

కాకినాడ, ఆగస్టు 2— తూర్పుగోదావరి జిల్లా మండపేటలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుగణాభివృద్ధి పాఠశాలను నెలకొల్పడానికి నిర్ణయించిందని మండపేట కీలక గ్రామీణ కేంద్రం పశుగణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీ కె రామారావు మొన్న తెలియజేశారు. ఈ పాఠశాల నెలకొల్పే నిమిత్తం మండపేట రైతులు ఎకరం పొలం విరాళంగా ఇచ్చారు.

ఈ పాఠశాల స్థాపనకై స్థానిక ప్రముఖులు శ్రీ వేగుళ్ళ వీర్రాజు, శ్రీ పల్లూరి వసవరావు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ యర్రా సుబ్రహ్మణ్యం కృషిచేశారు. ఈ రకం పాఠశాల స్థాపన ఆంధ్రప్రదేశ్‌లో ఇదే ప్రథమం అని తెలియవచ్చింది.

ఈ పాఠశాలలో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సు పశుగణాభివృద్ధి పైనికాలజీలో శిక్షణ ఇస్తారు. పెట్రోలీ అసిస్టెంట్ సర్జన్ ట్రయినింగ్ 1½ నెలలో పూర్తి చేస్తారు. ఆ బాచిలో ఒక్కొక్క బాచుకు 24 మంది విద్యార్థులు వుంటారు. వెటర్నరీ లైన్ స్టాక్ ఇన్‌స్పెక్టర్ ట్రయినింగ్ నెలరోజుల పాటు వుంటుంది. ఇందులో అరు బాచీలు. ఒక్కొక్క బాచికి 24 మంది విద్యార్థులు వుంటారు. డిప్లొమా అసిస్టెంట్ ట్రయినింగ్ 1½ మాసాల పాటు ఇస్తారు.

ప్రభుత్వం ఈ కళాశాలకు ఒక ప్రిన్సిపాల్‌ను, ఒక లెక్చరర్‌ను ఒక అసిస్టెంట్ లెక్చరర్‌ను, సిబ్బందిని నియమించింది. భవనాలు, శిక్షణ పరికరాల నిమిత్తం మొదటి దఫాగా రూ 59. వేలు కాంట్రాక్టు చేసింది.

గొల్లప్రోలులో పశువుల ఆసుపత్రి

సామాన్య రైతుచే నిర్మాణం: కేంద్రమంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, ఆగస్టు 2— పిఠాపురం తాలూకా గొల్లప్రోలు గ్రామంలో కేంద్ర రక్షణశాఖ డిప్యూటీ మంత్రి కిల్లాడి. ఎస్. రాజు ఇటీవల పశువుల ఆసుపత్రికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ ఆసుపత్రిని గొల్లప్రోలు వాస్తవ్యులు శ్రీ రామిశెట్టి చిట్టియ్య తమ తండ్రి సూర్యారావు జ్ఞాపకార్థం కట్టించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ ఎస్. వి. వి. సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. కాసవపట్టుకు శ్రీ రావు భావన్న మాట్లాడుతూ ఒకసామాన్యరైతుశ్రీరామిశెట్టి చిట్టియ్య దీక్షతో ఈ ఆసుపత్రి కట్టించడం చాలా అభినందనీయమని, ఈయన కృషిని ఆదర్శంగా పెట్టుకొని ధనికవర్గం అంతా ఏర్పాటు ఇచ్చి గ్రామాభివృద్ధికి పాటుపడవలెనని విజ్ఞప్తిచేశారు.

పశుసంవర్ధకశాఖ ప్రాంతీయాధికారి డాక్టర్ వి. గుడుమూర్తి చిట్టియ్యను అభినందిస్తూ పశువుల ఆహార ఉత్పత్తికి రైతులందరు కృషిచేయాలన్నారు.

వందయాడి ప్రెసిడెంట్ శ్రీ పాము సూర్యారావు కేంద్ర మంత్రి శ్రీ రాజుకు వినతిపత్రం సమర్పిస్తూ తమ గ్రామంలో ఒక ఆసుపత్రి నిర్మించడం అవశ్యకమని విన్నవించారు. చైర్మన్ శ్రీ సత్యనారాణరాజు గొల్లప్రోలు హైస్కూల్ విద్యార్థులు జిల్లాలో జి అన్ని స్కూళ్ళకంటె అధికంగా స్కూల్ ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణులయినందుకు ప్రధానోపాధ్యాయుని, సిబ్బందిని అభినందించారు.

శ్రీ కె. వి. రెడ్డి

యువజన సమాఖ్య ఆసియా శాఖ కార్యదర్శిగా ఎన్నిక

నెల్లూరు, ఆగస్టు 2— ప్రపంచ యువజన సమాఖ్య ఆసియా శాఖ కార్యదర్శి శ్రీ కె.వి.రెడ్డి గౌరవార్థం మొన్న సాయంత్రం నెల్లూరు పౌరులు నెల్లూరు కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఒక సన్మానసభ జరిపారు. శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ కె. వి. రెడ్డి ప్రపంచ యువజన సమాఖ్యకు ఆసియా శాఖకు కార్యదర్శిగా ఎన్నుకొనబడిన సందర్భాన్ని పురస్కరించుకొని తరువాత యువజన సాంఘిక సేవా సంఘ అధ్యక్షులు శ్రీ పట్టిపాటి చంద్రశేఖర ఆచార్యులు బెంగళూరులో జరిగిన ఎ.బి.వి.పి. సభలకు వెళ్ళి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీయుతులు అనంత శక్తివత్సలరెడ్డి. ఎస్. హరిశ్చంద్రరెడ్డి సింహం సేర్పాటు చేశారు.

శ్రీ ఆర్. ఎల్. కె. వి. రెడ్డి అభినందనోపన్యాసం చేస్తూ యువకులకు విశేష యువకులకు మధ్య సాంస్కృతిక విభేదాలు లేకుండా చేసినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. శ్రీ కె వి. రెడ్డి ఈ విషయాన్ని భారత ప్రభుత్వ దృష్టికి తెస్తారని అనుకున్నానని చెప్పారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కె. వి. రమణారెడ్డి మాట్లాడుతూ సుదూరగతి యువకులు అతనుబారాలకు వాస్తవానికి సమస్యలుగా ఉన్నవారని. యువజన సంఘాలు పంచ సమాజంలో వ్యాపించిన ఈ వ్యాధికి వత్తిన నివారుటకు కమక్కుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తరువాత జరిగిన సన్మానానికి సమాధానం చెప్పుతూ శ్రీ కె వి. రెడ్డి నెల్లూరు యువజనులకు, అభిమానమిచ్చిన పెద్దలకు కృతజ్ఞత తెలియజేశారు. మారుత బాధ్యతలను స్వీకరించిన దృష్ట్యా ప్రపంచంలో అనేకక్కడన్నా మాతృభూమి సూరచిలోనని చెప్పారు.

శ్రీ వకీలచంద్రి భరద్వాజ్ అభినందించిన పెద్దలకు కృతజ్ఞత తెల్పుతూ యువజన సాంఘిక కార్యకర్తల సంఘం అవసరమని వివరించారు తరువాత అంధ్రప్రదేశ్ కళా పరిషత్ కార్యవర్గ సమావేశం జరుగుతుంది కార్యదర్శి శ్రీ పిసిపాటి కృష్ణమూర్తి అధ్యక్షులుగాను, శ్రీ కుంచిపుడి రెడ్డి కార్యదర్శిగాను ఎన్నికయినారు.

కాకినాడలో లయన్స్‌క్లబ్‌వారు నెలకొల్పినఉచితవైద్య చికిత్సా కేంద్రానికి డాక్టర్ లక్ష్మీరాజు సుబ్బారావు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫొటో

పారిశుద్ధ్యం పనివారికి భీమవరంలో కాలనీ

నిర్మాణానికి మునిసిపాలిటీ నిర్ణయం

అక్టోబర్ నుంచి కాలేజీలో సాయం తరగతులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) భీమవరం, ఆగస్టు 2—

స్థానిక పురపాలక సంఘంలో గల పారిశుద్ధ్య పనివారికి 25 ఇళ్లతో ఒక కాలనీ కట్టడానికి గునుపూడిలోని భూమిని కొనుగోలుకు అనుమతిస్తూ, రు 18, 750 లు అప్పు మంజూరుచేయవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ కౌన్సిల్ మొన్న తీర్మానించినది.

పురపాలక సంఘం వారు శ్రీ జి. జగన్నాథరాజు అధ్యక్షతన సమావేశమై పొట్టి శ్రీరాములు మెమోరియల్ బాలికోన్నత పాఠశాలకు రు 1,500ల వ్యయంతో ఒక జేసీ రికార్డు కొనడానికి, ఓపెన్ ఎయిర్ థియేటర్ అలంకరణ నిమిత్తం రు 3000ల కాంట్రాక్టు చేశారు. మంగళంవల్లి పరమేశంగారి స్థలంలో సామగ్రి కొనుగోలుకు రు 2 560 లు, అన్ని స్కూళ్ళకు కర్రీలు మొదలైన పరికరాలు జరీకు చేయడానికి * 14 500లు మంజూరుచేశారు.

మూడవ వార్డులో తెరవనున్న గ్రంథాలయానికి శ్రీ దంతలూరి నారాయణరాజు పేరు పెట్టడానికి తీర్మానించారు. శ్రీ గాలి వెంకటస్వామియాయుడు, శ్రీ ఏ. వేదాంత రామయ్యను జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి సభ్యులుగా ఎన్నుకున్నారు.

సాయంకాలం కళాశాల

భీమవరంలో సాయంకాలపు కళాశాల నిర్వహించడానికి విశ్వవిద్యాలయం, ప్రభుత్వం నుంచి అనుమతి లభించినది వచ్చే అక్టోబర్ నుంచి దీనిని ప్రారంభించడానికి రత్నం.టి.వి. కాలేజి వంతువారు తగు ఏర్పాట్లుచేస్తున్నారు.

పరిషత్ పోటీలకు 88 నాటికలు, నాటకాలు

"స్క్రిప్ట్ సెలక్షన్" జరిగినట్లు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఆగస్టు 2 — ఆంధ్ర నాటక కళాపరిషత్ నాటక, నాటిక, ప్రత్యేక ఏకపాత్రాభినయ పోటీలు హైదరాబాదులోని "రవీంద్ర భారతి"లో అక్టోబర్ 2.రు నుంచి అయిదవ శేదీవరకు నిర్వహిస్తారు. ఈ పోటీలకు తీసికిందడానికి ప్రముఖ చలనచిత్ర నటులు, దర్శక నిర్మాతలు, తదితర కళాకారులు మద్రాస్, బొంబాయి, కలకత్తా నగరాలనుంచి రాగలరని తెలిసినన్నారు.

ఆంధ్ర నాటక కళా పరిషత్ నిర్వహించే పోటీలలో పాల్గొనడానికి నాటకాలు 70 నాటికలు 70 ప్రత్యేక ఏకపాత్రాభినయ పోటీలు 39 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులలో రాష్ట్రం నలుమూలలనుంచేగాక రాష్ట్రేతర ప్రాంతాలనుంచి కూడా వచ్చినవి అయితు వున్నాయి సుప్రసిద్ధులైన తెలుగు ఏర్పాటుకళాకారుల బృందాలనుంచికూడా నాటకాల దరఖాస్తులు వచ్చినట్లు తెలియవచ్చినది

ఈ సంవత్సరం "స్క్రిప్ట్ సెలక్షన్" అంటూ ఒకటి ప్రవేశపెట్టడంవల్ల వచ్చిన దరఖాస్తులలో "స్క్రిప్టు సెలక్షన్"లో విజయమైనవి నాటకాలలో 48,నాటికలలో 40 మాత్రమే, మరికొన్ని అర్హతలలో వున్నాయి. నాటకాలు ఒకరు, నాటికలు ఒకరు వేరువేరుగా ప్రాథమిక పరీక్షలుజరిగి తరువాత అరవపరీక్షకు పంపినవి నాటకాలు స్క్రూటినీ, 14 వ తేదీ నుంచి నాటికల స్క్రూటినీ జరపడం ప్రారంభించి సెప్టెంబర్ 11 వ తేదీతో పూర్తిచేస్తారు

ఈసారి ప్రభుత్వ సిబ్బందిలలితకళా కాలేజి విభాగా పాల్గొంటున్నాయి, ఒక్క హైదరాబాద్ నుంచే 36 దరఖాస్తులు పోటీలకు వచ్చాయి

హైదరాబాద్‌లో జరగనున్న ఈ నాటకోత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటు కానున్నట్లు తెలియవచ్చింది.

కళాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కాకి వెంకట రామయ్య. కార్యదర్శి శ్రీ కోళవల్లి సుబ్బారావు నాయుడు కార్యక్రమాలను త్వరితగతిన రూపొందిస్తున్నారు.

విజయవాడలో తిలక్ వర్ధంతి

విజయవాడ, ఆగస్టు 2— స్థానిక వెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయంలో మొన్న తిలక్ వర్ధంతి శ్రీ వల్లపాటి హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ పాతూరి నాగభూషణం స్వాగతం చెప్పారు. శ్రీ నీలం రాజు వెంకటశేషయ్య సభను ప్రారంభించారు.

శ్రీ వణుమూరి వెంకటసుబ్బారావు ఉపన్యసిస్తూ, శ్రీ తిలక్ మహాకవియుడు స్వతంత్రంగా "వ్యక్తిత్వం మన జన్మహక్కు"అని భారతీయులకు చాటిచెప్పారని, స్వరాజ్య సమరంలో అగ్రగణ్యుడని ఆయన ఆశయాలతోనే గాంధి నాయకత్వాన స్వరాజ్యం సిద్ధించినదని అన్నారు.

కాంగ్రెసు ఆఫీసులో

విజయవాడ, ఆగస్టు 2— మొన్న ఉదయం 10 గంటలకు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 45వ వర్ధంతి సి. టి కాంగ్రెసు కార్యాలయం ఆంధ్రరత్న భవనం భావన్నారాయణ హాలులో శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షతన జరిగింది.

భారత స్వాతంత్ర్యోద్యమంలో శ్రీ తిలక్ చేసిన కృషిని స్మరిస్తూ శ్రీయుతులు కొట్ట సుబ్రహ్మణ్యం. చెన్నుపాటి శేషగిరిరావు, మల్లెల శ్రీరామమూర్తి, గదిదాడ పేర్రాజు బాయన వీరరాఘవశాస్త్రి, గుండు వెంకటేశ్వరరావు, ఏళ్ళ నారాయణమూర్తి, నాగోతి సూర్యనారాయణ వక్తృతలు ప్రసంగించారు.

సిటీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి రామకోటిరావు అధ్యక్షతన సభ ముగిసింది.

మెహర్ బాబా సందేశం: పంజాబ్ ఎం. పి. వివరణ

విజయవాడ, ఆగస్టు 2 — మొన్న స్థానిక "మెహర్ ఎలీడ్" లో పార్లమెంటు సభ్యులు సర్దార్ అమరసింగ్ సైగల్, అవతార్ మెహర్‌బాబా "సత్యప్రేమ" అనే అంశంపై ఉపన్యసిస్తూ 1954 ఫిబ్రవరిలో శ్రీ బాబా మాట్లాడుతూ తానే రాముడు.కృష్ణుడు అని, తానే వారి అవతారాలు దాల్చినవని చెప్పారని తెలిపారు. శ్రీ సైగల్ ఉపన్యాసాన్ని శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణ తర్జుమా చేశారు.

సభాధ్యక్షులుగా శ్రీ మాదేటి రామమోహనరావు సర్దార్ అమరసింగ్ సైగల్‌ను సభకు పరిచయం చేశారు.

వాణిజ్య పరిశ్రమల డైరెక్టర్ పారిశ్రామిక కేంద్ర సందర్శన

పాలకొల్లు, ఆగస్టు 2— విజయవాడ వాణిజ్య పరిశ్రమలశాఖ అయింటు డైరెక్టరు శ్రీ కె. వి. ఆ స్థానా పాలకొల్లు పారిశ్రామిక కేంద్రాన్ని సందర్శించారు. పారిశ్రామిక కేంద్ర అభివృద్ధిపథంపయనంలో వారు అక్కడ స్థాపించదలచుకున్న అనేక పరిశ్రమలను గురించి చర్చించి కొన్ని సూచనలుచేశారు. కేంద్రంలో పరిశ్రమలు పెట్టుకున్న యజమానులు అక్కడ సాధ్యమైనంత త్వరలో చెల్లించేటట్టు చూడగలనని హామీయిచ్చారు. ఆయన మాజీక్యం కట్టు పరిశ్రమకు, భారత్ స్పిండిల్ టేకి కర్మాగారం పరిశీలించి వారు నిర్వహించుతున్న పనిని ప్రశంసించారు. సంహుత్యతుడు శ్రీ కె. వి. యన్. యన్. కంటు ప్రసాద్ తాము ప్రతిపాదించిన పథకాలు త్వరలో మంజూరయ్యేటట్టు చూడవలసిందిగా డైరెక్టరును కోరారు. ఆయన గౌరవార్థం విందు ఏర్పాటు చేయబడింది.

ఎరువులకొనుగోలుకు రైతులకు అప్పులు

కైకలూరు సమితిలో రెండవసారి రు. 66 వేలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కైకలూరు, ఆగస్టు 2— కైకలూరు పంచాయతీ సమితి ఒకటవ స్థాయి సంఘం, పేదవ స్థాయిసంఘం సమితి ప్రెసిడెంట్ శ్రీ నంబూరి వెంకటపరసింహరాజు అధ్యక్షతన ఇటీవల సమావేశమై ఎరువులకై రైతులకు 66 వేల రూపాయలు అప్పులు మంజూరు చేశారు. లోగడే 59 వేల రూపాయలు మంజూరు చేశారు. సమితిలో స్వాధీనంలోగల రైతులకు ఎరువుల నిమిత్తం ఇప్పటికి మొత్తం లక్ష 16 వేల రూపాయలు మంజూరు చేశారు.

రెండు అప్పర్ ప్రయిమరీ పాఠశాలలకు ప్రారంభోత్సవం

కైకలూరు పంచాయతీ సమితిలో సానాదుద్రవరం, బొమ్మినంపాడు గ్రామంలో అప్పర్ ప్రయిమరీ పాఠశాలలు సమితి అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకటపరసింహరాజు మొన్న ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంలో సమితి ఉపాధ్యక్షులు శ్రీ వంద్రంగి వెంకటరత్నం ప్రసంగిస్తూ విరళరావ్యతా నిర్మాణంపట్ల ప్రతిత్వం చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కైకలూరులో జూదరులకు జరిమానాలు విధింపు

కైకలూరు, ఆగస్టు 2 — కైకలూరు తాలూకా పులపర్రు గ్రామంలో ఇటీవల 11 మంది పేకాట ఆడుతుండగా కైకలూరు పోలీసు సిబ్బంది దాడిచేసి వారిని అరెస్టు చేసి మచిలీపట్నం కైకలూరు జూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ శాస్త్రిగారి నాయుడు ఎదుట హాజరు పరచగా మేజిస్ట్రేట్ విచారించి ఒక్కొక్కరికి అయిదు రూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించడానికి మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు.

అనంతరం గ్రామంలో ఇటీవల సాధారణమైన ఏకల తమ్మరాజు అనే అతనిని ప్రొహిబిషన్ సిబ్బంది పట్టుకొనగా శ్రీ శాస్త్రిగారి నాయుడు అతనికి మూడు నెలల కఠిన శిక్ష విధించారు ఒక బ్యాచ్‌ను గుడివాడ నుంచి కైకలూరు కు ఓవర్ లోడ్‌లోను, సర్టిఫికెట్ లేకుండాను వచ్చినందుకు పట్టుకొని వారికి నాగలింగంనుడనే డ్రయివర్‌కు 70 రూపాయలు జరిమానా. జరిమానా చెల్లించనందువల్ల ఒక నెల సాధారణ జైలు శిక్ష విధించారు.

పెద్దాపురం, ఆగస్టు 2— ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం వచ్చేనెల మధ్యాహ్నం హైదరాబాద్ రేడియో సైమన్ కేంద్రంలో జరుగనున్నదని ప్రధాన కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం వ్రాస్తున్నారు.

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 4
[శక 1887 శ్రావణ 13]

విజయవాడ
357.1 మీ [840 కిలో సై]

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే), 8.55 మా॥ 8 ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చతురంగం, 7.30 బొడ్డపాటి సీతామహాలక్ష్మి : వయోలిన్, 8.00 అంగ్లంలో వార్తలు, 8.15 లలిత సంగీతం (హైదరాబాద్ నుంచి రిలే), 8.30 హైదరాబాద్ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళాసమాజం (హైదరాబాద్ నుంచి రిలే), 1.30 లలిత సంగీతం, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుంచి రిలే), 6

దక్షిణ వియత్నాంలో గెరిల్లాల విజృంభణ

డానాంగ్, ఇతర కోస్తా నగరాలమధ్య రోడ్డు, రైలు మార్గాల విధ్వంసం

హానోయ్, రాడార్ స్థావరాలపై అమెరికన్ విమానాల దాడి

డానాంగ్, ఆగస్టు 2—

డానాంగ్‌కు ఉత్తర కోస్తా నగరాలతో కలిపే రోడ్డును వియత్ కాంగ్ గెరిల్లాలు నిన్న ధ్వంసం చేశారు. ఈ రోడ్డును తొమ్మిది వేల మంది అమెరికన్ సైనికులు కాపలాకాస్తున్నారు.

ఇక్కడికి 16 మైళ్ళ ఉత్తరంగావున్న రహదారి మార్గంపై గల వంతెనను గెరిల్లాలు కూల్చివేశారు.

ఆ వంతెనవద్దగల సైనిక కేంద్రాలపై గెరిల్లాలు పెద్దఎత్తున కాల్పులు జరిపారని, అయితే ప్రభుత్వ సేనలకు స్వల్పనష్టాలు మాత్రమే కలిగినవని సైగాన్ సైబరాదికారులు తెలియజేశారు.

డానాంగ్‌కు 12 మైళ్ళ దక్షిణంగావున్న కుదాన్ వద్దనున్న వంతెనను మొన్న కూల్చివేశారు.

డానాంగ్‌కు ప్రస్తుతం హ్యూ, టామ్‌కి కాంగ్‌కై వెడ్డలాంటుంది రోడ్డు వందలాదాలు ఏవీలేవు. డానాంగ్‌కు, ఇతర అమెరికన్ సైనిక స్థావరాలకు మధ్యగల రోడ్డు వంతెనలూకూడా గెరిల్లాలు విచ్ఛిన్నం చేశారు.

వియత్నాం సైనిక ఇంజనీర్లు ఈవంతెనల మరమ్మతులకు కృషిచేస్తున్నారు.

హానోయ్ రాడార్ కేంద్రాలపై అమెరికన్ బాంబర్ల దాడి

తొమ్మిది అమెరికన్ యుద్ధవిమానాలు నిన్న ఉత్తర వియత్నాంలోని రాడార్ కేంద్రాలపై రెండుసార్లు దాడిచేసినవి.

హానోయ్‌కు దక్షిణంగా రెండువందల కిలో మీటర్ల దూరంలో ఈ దాడులు జరిగినట్లు అమెరికా అధికారులు తెలియజేశారు. శనివారం నాడు ఉత్తర వియత్నాంపై అమెరికన్ విమానాలు 31 సార్లు దాడులు జరిపినవి.

భద్రతా సంఘం సభ్యుల ఇష్టాగోష్ఠి చర్చలు

న్యూయార్క్, ఆగస్టు 2 — వియత్నాం సమస్య సంప్రతింపుల ద్వారా పరిష్కరించడం సాధ్యమా కాదా అన్న విషయాన్ని పరిశీలించే నిమిత్తం భద్రతా సంఘంలో శాశ్వత సభ్యులుకాని అరు దేశాల ఇష్టాగోష్ఠి త్వరలో ప్రారంభిస్తాయి.

వియత్నాం సమస్యపై భద్రతా సంఘం తర్వ మందికి దారితీస్తుందా చెడుకు దారితీస్తుందా అన్న విషయాన్ని గురించి ఈదేశాలు, బొలీవియా, బ్రెజిల్, జోర్డాన్, నుబేలియా, నెదర్లాండ్స్ అభిప్రాయపడినవి నిన్నటివి.

శాంతి, టిటోల వైఖరి

లండన్, ఆగస్టు 2— వియత్నాం కొంత పాదపాకు అదిన దశాబ్దాలు దాటిన అమెరికా నాలుగు యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో, భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి కొనసాగుతున్నారని జాన్సన్ ప్రత్యేకదూత అవెరెల్ హారిమన్ నిన్న ఇక్కడ చెప్పారు:

ప్రెసిడెంట్ టిటోతో రెండుసార్లు సమావేశమైనప్పుడు అయిన వియత్నాం సమస్యను గురించి ఎక్కువసేపు చర్చించినట్లు చెప్పినందుకుగాను హారిమన్ విలేకరులకు తెలిపారు.

తాను తిరిగి వాషింగ్టన్ వెళ్ళేలోగా ప్రధాని శాస్త్రిని, ఎదేశంగ మంత్రి స్వరణ సింగ్‌ను తమ కలుసుకోవలసిన అవసరాన్ని ఆయన ఆశాభావాన్ని హారిమన్ వెలిబుచ్చారు.

ప్రెసిడెంట్ నాసర్‌కు శాస్త్రి, టిటోల విజ్ఞప్తి

కయిరో, ఆగస్టు 2— వియత్నాం సమస్య పరిష్కారానికి హానోయ్, పెకింగ్‌లు సమరతుడను తెలుపుకొన వలసిందిగా ప్రెసిడెంట్ నాసర్‌ను టిటో, ప్రధాని శాస్త్రి కోరినట్లు "అల్ అహ్రాం" పత్రిక నిన్న ప్రచురించింది.

శ్రీ శాస్త్రి స్వదేశం తిరిగి వెడుతూ ఇక్కడ ఆగినప్పుడు తనను కలుసుకొన్న అరబ్ రిపబ్లిక్ ఉప ప్రధాని మహమ్మద్ సాబీ ద్వారా ఈ మేరకు నాసర్‌కు ఒక లేఖ పంపినట్లు ఆ పత్రిక వెల్లడించింది.

రిపబ్లికన్ నాయకునిపై జాన్సన్ ఆరోపణ

వియత్నాం సమస్యపై తాను చర్చలు జరిపిన ఒక ప్రముఖ రిపబ్లికన్ నాయకుడు తన అనుమతిలేకుండా పంచదాయాలను ఉల్లంఘించి వియత్నాంకు పంపించిన రహస్యాలన్ని వెల్లడించారని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఆరోపించారు.

జాన్సన్ సిటీలో పత్రికల వారితో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని చెప్పారు. కాని ఆ నాయకుని పేరు వెల్లడించలేదు.

జులైలో 69 అమెరికన్ విమానాల కూల్చివేత

హానోయ్, ఆగస్టు 2—ఉత్తర వియత్నాం వాయుదళాలు, ప్రజలు జులై నెలలో 69 విమానాలను కూల్చివేసినట్లు సైగాన్ వార్తా సంస్థ తెలియజేసింది. ఈ సందర్భంలో అందు అమెరికన్ పైలట్లుకూడా పట్టుబడ్డారు.

చైనా, బర్మాల వైఖరి

రంగూన్, ఆగస్టు 2— తమ సమస్యలు తమ పరిష్కరించుకోవడానికి, తమ భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి, విదేశీ జోక్యం లేకుండా నిర్ణయించుకోవడానికి వియత్నాం ప్రజలకు పూర్తి స్వేచ్ఛ నిచ్చిన పక్షంలో వియత్నాంలో శాంతి నెలకొల్పడం సాధ్యమని బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు నెవిన్ చైనా పర్యటన ముగిసిన సందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

అగ్నేయాసియాలో పరిస్థితి నానాటికి విషమిస్తున్నందుకు రెండు దేశాలు ఆందోళన చెందుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చైనీస్ సైనికాధికారి హెచ్చరిక

ఉత్తర వియత్నాంపైన, చైనా సమీపంలోనూ అమెరికా బాంబులు వేయడంవల్ల పెద్దయుద్ధం తప్పని సూచనలు కనిపిస్తున్నవని చైనా వ్యవహారాల జనరల్ లి జాంగ్ అన్నారు.

చైనాపై అమెరికా యుద్ధాన్ని రుద్దినపక్షంలో చైనా ప్రజలు, ప్రజా విమోచన సైన్యం తుదకంటా పోరాడగలరని ఆయన హెచ్చరించారు.

వియత్నాం ప్రజల కోరిన పక్షంలో కోర్కెం చేసుకొనడానికి చైనాసైన్యం సిద్ధంగా వున్నదని హానోయ్‌లోని చైనా దౌత్య కార్యాలయంలోని సైనిక విభాగం నిన్న తెలియజేసింది.

ఆగస్టు రెండవ తేదీనుంచి త్రివేంద్రంలో ప్రారంభం కానున్న కిలెక్టర్ల మహాసభలో వ్యవసాయం, పరిశ్రమలను గురించి ప్రధానంగా చర్చిస్తారు.



బెల్‌గ్రేడ్‌లో ప్రధాని శాస్త్రి యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటోతో చర్చలు జరుపుతున్నప్పటి చిత్రం

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రికి బెల్‌గ్రేడ్ మేయర్ గౌరవ పౌరసత్వ ప్రదానం చేస్తున్నప్పటి ఫొటో

కచ్ ఒప్పందంపై ప్రతిపక్షాల విమర్శ

భారత ప్రయోజనాలకు అది వ్యతిరేకమని ఢిల్లీలో అఖిలపక్ష సభ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

రాన్ ఆఫ్ కచ్‌పై కుదుర్చుకున్న ఇండో-పాక్ ఒప్పందాన్ని వ్యతిరేకించవలసిందిగా సంయుక్త సోషలిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్ నారాయణ్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

కచ్ ఒప్పందానికి నిరసనగా దేశవ్యాప్తంగా హర్తాళ్లు, బహిరంగసభలు జరపాలన్న ఉద్యమంలో భాగంగా ఈ బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

ఈ సభలో జనసంఘం నాయకుడు శ్రీ హరిదయాళ్‌దేవ్, అకాలీ నాయకుడు ఐజీ జగదేవ్‌సింగ్, పార్శ్వ బ్లాక్ నాయకుడు శ్రీ హరిశ్వరూప్ శర్మ, శ్రీ లక్ష్మీ నారాయణ్ (రిపబ్లికన్ పార్టీ) లు ప్రసంగించారు.

కచ్ ఒప్పందం ప్రజాస్వామ్య పిండి పదవి అంటుచేత దీనిని తిరస్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ బహిరంగ సభలో తీర్మానించారు.

ఈ ఒప్పందం ఫలితంగా భారత భూభాగానికి చెందిన ఏప్రాంతమైన పాకిస్తాన్‌కు అప్పగించడం జరిగితే దేశంలో తీవ్ర పరిణామాలు జరగవని పై తీర్మానంలో హెచ్చరించారు.

రెండు దేశాలు కలసి సమస్యలను పరిష్కరించడమో, లేక యుద్ధానికి తలపడడమో ఈ రెండు మార్గాలు ఇండియా, పాకిస్తాన్ మధ్య కలవని తీర్మానంలో పేర్కొన్నారు.

అనవసర ఖర్చులను తగ్గించి, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తులు పెరగడానికి తగు దర్యాప్తు గైకొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ నెలలోను, వచ్చే నెలలోను దేశంలోని అనేక ప్రాంతాలలో తుర్కిక పరిస్థితి తలెత్తవచ్చునని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వం ప్రస్తుతం అమలపరిచిన వ్యవసాయ, విదేశాంగ విధానాలను వ్యతిరేకిస్తున్నట్లు సమ్మేళనం, ప్రదర్శనలద్వారా వ్యక్తం చేయాలని ఈ తీర్మానంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

14 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తల అరెస్టు

కాన్ ఆఫ్ కచ్ ఒప్పందానికి నిరసనగా ఎస్. ఎస్. పి. నిన్న ఇక్కడ జరిగిన ఆందోళన సందర్భంలో పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ భవిక్‌లాల్ మండల్‌తో సహా 14 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

ఎస్. ఎస్ పి. మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్‌నారాయణ్, ఢిల్లీ రాష్ట్రశాఖ సంయుక్త కార్యదర్శి మిస్ వరవ్యతి అమ్మాల్, రాష్ట్రశాఖ అధ్యక్షురాలు మిస్ రోమమిత్రలను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని తర్వాత విడుదల చేశారు.

నిన్న ఉదయం ఎస్. ఎస్. పి. కార్యకర్తలు వ్రణాల్‌పీరీలతో ఊరేగింపు జరిపారు. కచ్ ఒప్పందానికి నిరసనగా సమ్మె చేయవలసిందిగా ఈ కార్యకర్తలు టాక్సీ డ్రైవర్లను, దుకాణదారులను విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలోకాక తలపెట్టిన సమ్మె పాక్షికంగా విజయవంతమైనదని ఎస్. ఎస్. పి. వర్గాలవారు చెప్పారు.

బికనీర్, కోటాలలో హర్తాల్

కచ్ ఒప్పందానికి నిరసనగా

జైపూర్, ఆగస్టు 2— పాకిస్తాన్‌తో చేసుకున్న కచ్ ఒప్పందానికి నిరసనగా విద్యార్థి సంయుక్త పోరాటసమితి పార్టీ బికనీర్, కోటాలలో జరిగింపుగా జరిపారని ఇక్కడకు వార్తలందాయి.

బికనీర్‌లో ఒక ప్రతిపక్షవర్గం కిలెక్టరును కలుసుకొని మెమొరాండాన్ని సమర్పించింది. కోటాలో కూడా హర్తాల్ జరిగింది.

కచ్ ఒప్పందంపై నిరసన తెలపడానికై నగరంలో ఒక బహిరంగ సభ జరిగింది.

జాతిగౌరవానికి భంగకరమని బీహారు జనసంఘం నాయకుని ఆరోపణ

పాట్నా (బీహార్), ఆగస్టు 2— కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం జాతిగౌరవ ప్రతిష్ఠలకు భంగకరంగా వున్నదని బీహార్ జనసంఘం నాయకుడు శ్రీ రాజేశ్వర్ ప్రసాద్ నారాయణ్ సింహ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఆరోపించారు.

కచ్ ఒప్పందాన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించడానికి ఇండియా అంగీకరించడం అనుచితమని ఆయన చెప్పారు.

కాంగ్రెసు నాయకులలో స్వార్థచింత తప్ప దేశభక్తి లేదని శ్రీ సింహ ఆరోపించారు. కేరళ రాష్ట్రంలో ఎన్నికలు జరిపి ప్రజాప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని ఆయన అన్నారు.

కేరళలో ప్రజాప్రభుత్వ పునరుద్ధరణ సమస్య

గవర్నర్ శ్రీ జైన్ వివరణ

తిరువేంద్రం, ఆగస్టు 2 — ప్రెసిడెంట్ పాలన ప్రజాప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కాదని, కేరళలో ఎంత త్వరలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని పునరుద్ధరిస్తే మన అంత సంతోషించగలవని గవర్నర్ శ్రీ ఎ. పి. జైన్ నేడిక్కడ చెప్పారు.

అయితే మధ్యంతర మంత్రివర్గ నిర్మాణానికి అనువైన పరిస్థితులను సృష్టించడం రాజకీయ పక్షాలపై ఆధారపడి వుంటుంది. అట్టి పరిస్థితిని కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తన సహకారం అవసరంగా రాజకీయ పక్షాలకు తోడ్పడగలనని శ్రీ జైన్ వివరించారు.

జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రెసిడెంట్ పాలనకింద ప్రజాభిమతానుగుణంగా పరిపాలన నిర్వహించే భాధ్యత తనదేనని శ్రీ జైన్ అన్నారు.

దినపత్రికల నియంత్రణ రేషన్‌పై అరుసుంచి ఎనిమిది బియ్యాలకు పెంచాలని కేంద్రంపై తాను ఒత్తిడి తేస్తున్నానని ఆయన చెప్పారు.

రేషన్ హెచ్చించడం సాధ్యం కాకపోతే దక్షిణ ఆహార మండలాన్ని పునరుద్ధరించి నియంత్రణ ఎత్తివేయడం తప్ప మార్గాంతరంలేదని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి వున్నదని ఆయన తెలిపారు.

జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్‌కు రు. 22 వేల వర్సు

అల్వార్, ఆగస్టు 2— అఖిల భారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్‌కు మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో 22,221 రూపాయల వర్సు బహూకరించారు.

ఈ సొమ్మును శ్రీ వ్యాస్ విదర్భ జనసంఘం కార్యకర్తలకు వెంటనే సమర్పించారు.

యూరోపియన్ సోషలిస్టు నాయకుల ఆందోళన

హార్స్‌హోల్మ్ (స్వీడన్), ఆగస్టు 2— నిన్నటితో ఇక్కడ ముగిసిన యూరోపియన్ సోషలిస్టు నాయకుల మహాసభ వియత్నాం పరిస్థితిపై ఆందోళన వెలిబుచ్చింది.

దక్షిణ జనసంఘం నీరోజ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ నానాజి దేశముఖ్ మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఎత్తిచూపారు.

కచ్ ఒప్పందాన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించడానికి ఇండియా అంగీకరించడం అనుచితమని ఆయన చెప్పారు.

కాంగ్రెసు నాయకులలో స్వార్థచింత తప్ప దేశభక్తి లేదని శ్రీ దేశముఖ్ ఆరోపించారు. కేరళ రాష్ట్రంలో ఎన్నికలు జరిపి ప్రజాప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని ఆయన అన్నారు.

క్రీడాభిరామం

హైదరాబాద్ క్రికెట్ పోటీలు:

ఏ. పి. పి. జట్టుపై ఎమ్. సి. సి. విజయం

—శ్రీరామ్‌చే సెంచరీ

హైదరాబాద్, ఆగస్టు —2

నిన్న ఇక్కడ జరిగిన 'ఏ' డివిజన్ క్రికెట్ లీగ్ పోటీలో మారేడుపల్లి క్రికెట్ క్లబ్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టుపై విజయాన్ని సాధించింది.

రంజీట్రాఫీ మాజీఆటగాడు శ్రీరామ్ మంచి నైపుణ్యంగా ఆడి సెంచరీ చేయడంతో ఏ పి జట్టుపై ఎం. సి. సి. జట్టు సునాయాసంగా గెలవగలిగింది.

శ్రీరాం 11 బౌండరీలతో సహా 102 పరుగులు చేశాడు. కృపాల్‌సింగ్ మరో 51 పరుగులు చేశాడు. తరువాత వీరిద్దరు కలిసి మూడవ వికెట్టుకో 118 పరుగులు చేశారు.

మారేడుపల్లి క్రికెట్ క్లబ్ జట్టు 45 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది.

నిన్న జరిగిన మ్యాచ్‌లు ఫలితాలు: కింగ్‌కోఠి మైదానం, విజాంకాలేజీ జట్టు ఎస్. యు. సి. జట్టుపై ఓడించింది. విజాంకాలేజీ జట్టుకోసం నరేందర్ వసేక్ 33 పరుగులు 25 వికెట్ల నష్టానికి 48, సుదాకర్ అయితు వికెట్ల నష్టానికి 37 పరుగులు చేశారు. మొత్తం 136 పరుగులు.

ఎస్. యు సి జట్టులోని కాజా నాంగు వికెట్ల నష్టానికి 26 ఆరిఫ్ అజాజ్ మూడు వికెట్ల నష్టానికి 13 నరేందర్ వసేక్ రెండు వికెట్ల నష్టానికి 16 పరుగులు చేసి, మొత్తం 69 పరుగులు చేశారు.

ఎఫ్‌ఆజ్ ఎదుట: గగన్ మహల్ జట్టు ఎస్. బి. హెచ్ జట్టుపై ఓడిపోయింది.

ఎస్ బి హెచ్ జట్టులో [illegible] 80 పరుగులు మహేంద్రకుమార్ 40 పరుగులు చేశారు. ఎస్. బి. హెచ్ జట్టు 1 వికెట్ నష్టానికి 110 పరుగులు చేసింది.

గగన్‌మహల్ జట్టు 103 పరుగులుచేసి ఓటమి పొందింది. ఉస్మానియా యూనివర్శిటీవద్ద: ఉస్మానియా "ఏ" జట్టు 45 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. స్టేషన్‌వర్కిన్ జట్టుపై ఓడిపోయింది. స్టేషన్ వర్క్‌షాప్ జట్టు అయితు వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది.

స్టేషన్ వర్క్‌షాప్ జట్టులోని మనోహర్ శర్మ 78, ప్రేమకుమార్ 32, హబీబ్‌ఖాన్ రెండు వికెట్ల నష్టానికి 70, జయవంత్ రెండు వికెట్ల నష్టానికి 50 పరుగులు చేశారు.

విజాంకాలేజీవద్ద: దక్కన్ బ్లూస్ జట్టు హెచ్. యు. సి. సి. జట్టును ఓడించింది.

దక్కన్ బ్లూస్ జట్టులోని జయంతి లాల్ 82, రామ్ ప్రసాద్ 37 విశ్వనాథ్ అరు వికెట్ల నష్టానికి 62. వసాయల్లా మూడు వికెట్ల నష్టానికి 35 పరుగులు చేశారు. మొత్తం 122.

హెచ్. యు సి సి. జట్టులోని గులామ్ అహ్మద్ 28, మానసింగ్ నాలుగు వికెట్ల నష్టానికి 17, మోహన్ మూడు వికెట్ల నష్టానికి 19 పరుగులు చేశారు.

హెచ్. యు. సి సి జట్టు మొత్తం 72 పరుగులు మాత్రమే చేసింది.

దక్షిణ భారత బాడ్మింటన్ పోటీలు

12వ తేదీ నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 2— దక్షిణ దక్షిణ భారత బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 12 వ తేదీ నుంచి ఇక్కడ జరగుతాయని నిన్న ప్రకటించారు.

వచ్చే అక్టోబర్ నెలలో లక్నోలో జరిగే అఖిలభారత బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే ఇండియా జట్టును క్రీడాకారులను ఎన్నుకోవడానికి హైదరాబాద్‌లో జరిగే పోటీలను, సెంట్రల్ టోర్నమెంట్స్ వారు బ్యాడ్మింటన్ సంఘం పరిగణిస్తుంది.

ప్రతిభ ప్రాతిపదికపై క్రీడాకారులను ఈ పోటీలలో ఎన్నుకు చేస్తారని ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ అహ్మద్ హుసేన్ తెలియజేశారు.

హైదరాబాద్, టోర్నమెంట్స్‌లో ఈక్రింది వారు పాల్గొంటారు.

జాతీయ ఛాంపియన్ మనోజ్ గోయల్, దీపుఘోష్ ఎస్. ఎస్. పి. విజేత, పి. రాజాన్, విక్రమజిత్, పి ఎ [illegible], పి. ఎల్ దేవన్, ఓ. ఎస్. వాల్వా దిగువతరగతి జాతీయ పతకవిజేతలు. పి. డి. [illegible]. అర్ వెంకటేష్, దేవ్.

మహిళలు: కుమారి మీనాక్షి (జాతీయ ఛాంపియన్) కుమారి వరోజినీ అప్పే కుమారి సుశీల్ అప్పే, కుమారి దమయంతి పటేకార్.

చతుర్థ ప్రణాళికను సప్తవర్ష ప్రణాళికగా రూపొందించాలని టాటా ఇనుము, ఉక్కు సంస్థ చైర్మన్ జె. ఆర్. డి. టాటా 31 వ తేదీన బొంబాయిలో చెప్పాడు.

కటక్‌లో జాతీయ జూనియర్ ఫుట్‌బాల్ పోటీల

ఆంధ్రప్రదేశ్ జట్టుకు శిక్షణశిబిరం ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 2— కటక్‌లో ఈ నెల 20 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ XI జట్టు కూడా పాల్గొంటుంది.

ఈ పోటీకై [illegible] కాకినాడ మైదానంలో [illegible] కూడా ఏర్పాటు చేశారు. [illegible] నుంచి మూడవ జాబితాలో జరగుకుంటే మొత్తం 18 మంది క్రీడాకారులు శిక్షణ శిబిరంలో ప్రస్తుతం శిక్షణపొందుతున్నారు.

ఎన్. బి ఎస్ కోచ్ శ్రీ ఎస్ కరీముద్దీన్ నవాబ్, శిక్షణ శిబిరంలో చీఫ్ కోచ్‌గా వున్నారు.

అమెరికా జోడేవిస్ కప్ టెన్నిస్ టోర్నమెంట్స్

మెక్సికోపై అమెరికా ఆధిక్యం

డల్లాస్ (టెక్సాస్), ఆగస్టు 2— ఇక్కడ నిన్న ప్రారంభమయిన అమెరికన్ జోన్ డేవిస్ కప్ టెన్నిస్ పైనల్‌లో మెక్సికో జట్టుపై అమెరికా జట్టు 2.0 స్కోరుతో ఆధిక్యం వహించింది.

అమెరికా చీఫ్ ఆర్థర్, 6.2 6.3, 9.7 స్కోరుతో మెక్సికోకు చెందిన రామిరెజ్ అనుపాను ఓడించారు.

అమెరికా జట్టులో నువ్వవిద్ద ఆటగాడు డెన్నిస్ రాల్‌స్టన్, ఆంటోనియో పాలాసియోను 6.2, 6.3, 6.2 పాయింట్ల తేడాతో ఓడించారు.

మద్రాస్‌లో కలంకారీ, తోలు బొమ్మల తయారీలో శిక్షణ

దరఖాస్తులకై ప్రకటన

మద్రాసు, ఆగస్టు 2— కోరా కలంకారీ అభివృద్ధి, శిక్షణ కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కోడూరు రామమూర్తి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"కలంకారీ అద్దకం, తోలు బొమ్మల తయారీలో శిక్షణ నిర్వహించడానికి మద్రాసులో ఒక కేంద్రం స్థాపించబడింది. ఈ కేంద్రం [illegible] ఎదేళ్లనుంచి ఇద్దరు అభ్యర్థులు [illegible] వుంది పురుషులైన స్త్రీలైనా దరఖాస్తులు పంపవచ్చు. అభ్యర్థుల వయస్సు 25.30 సంవత్సరాల లోపు వుండాలి. [illegible] వారికి ఆశక్తివుండి శిక్షణానంతరం [illegible] వ్యాపారం చేయడానికి అభ్యర్థులు సిద్ధంగా వుండాలి. శిక్షణ రెండేళ్ళు.

శిక్షణకాలంలో అభ్యర్థులకు నెలకు సూమారుగా రూపాయల స్టైపెండ్ ఇవ్వబడుతుంది. అంతేకాక, వారి స్టేషన్‌నుంచి మద్రాస్ స్టేషన్‌వరకు మూడవ తరగతి రైలుఛార్జీ కూడా యివ్వబడుతుంది. అభ్యర్థులు మూడవ పారం కాని, దానికి తుల్యమైన పరీక్షలోకాని ఉత్తీర్ణులై వుండాలి.

దరఖాస్తులను కోరాకలంకారీ అభివృద్ధి శిక్షణ కేంద్రం, 21.ఏ. ఓల్డ్ రోడ్డు, మద్రాసు.10 "కి పంపాలి"

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు2 —

వెండి 1 కి॥ గ్రా	291.00
10 గ్రా॥	3.00

నియ్యం ధరలు

వంబర్లు (కిచిడి) 100 కి॥ గ్రా॥	74.00
తుక్కు	63.00

కాన్యం ధరలు

అక్కులు 75 కి॥ గ్రా॥	29.25
వంబర్లు (కిచిడి)	34.50

అపరాలు

కందులు 100 కి॥ గ్రా॥	78.00
మినుములు	82.00
పెసలు	82.00
శనగలు	119.50
వేడుశనగకాయ	95.05
వేడుశనగ పప్పు	185.00
వేడుశనగ నూనె	283.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	290.00
పాతవి	370.00
పాలకొల్లులో కొత్తవి	280.00
పాతవి	345.00
అమలాపురం పాతవి	345.00
.. కొత్తవి	270.00

కృష్ణా, గోదావరి జిల్లా రైతు సోదరులకు

పాడీ-యక్కు ఆర్గానిక్ మెస్యూరు కొరకు మాకు అడ్వాన్సులు పంపవద్దు. సరుకు లేదు. D.P. రామచంద్రరావు, శ్రీనివాస ఫెర్టిలైజర్సు, పామర్రు. కృష్ణా జిల్లా వారిని విచారించిన అన్ని వివరములు తెలియజేయును. ఆర్. సీతారామయ్య & కో

P. B. No. 382 విజయవాడ - 2.

"అల్లోపతి వైద్యుల రిజిస్ట్రేషను"

మీరు అల్లోపతి వైద్యులు పేర్లున్నారా ?

అయితే మీ పేరు "ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ & రిజిస్ట్రేషను బోర్డు" లో రిజిస్టరు చేయించుకోండి. అప్లికేషను ఫారము, నియమావళికి రూ. 5/- పోస్టల్ ఆర్డరు పంపితే పంపబడును.

—: వివరములకు :—

శ్రీ రామకృష్ణ మెడికల్ బోర్డు

హైదరాబాదు-7.

ఫోన్ : 35634.

Printed and Published by K. L. N. Prasad at Andhra Prabha Ltd., Vijayawada-2. Editor: Marla Venkateswara Rao

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

(పార్లమెంటు చట్టంకింద స్థాపించబడినది)

యూనిట్లు కొనండి

ఇప్పుడు యూనిట్‌కు 10.15 రూపాయల చొప్పున అమ్మబడుచున్నవి.

ఆఖరి ఆదాయ పంపిణీ: సంవత్సరానికి 6.10 శాతము. భారతదేశంలో నివసిస్తున్న వారికి యూనిట్లద్వారా వచ్చే ఆదాయము రు. 1,000 దాకా ఆదాయపు పన్ను లేదు. పైగా అది 'సంపాదిత ఆదాయం'గా భావించబడుతుంది.

యూనిట్లు దేశమంతటా ప్రముఖ బ్యాంకుల బ్రాంచ్‌లలో లభిస్తాయి.

ఇంకా వివరాలకొరకు సంప్రదించండి :

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

హెడ్ ఆఫీసు : బొంబాయి— బాంబే లైఫ్ బిల్డింగ్, 45 వీరనారిమన్‌రోడ్ పోస్టు బాక్సు నెం. 2000.

బ్రాంచాఫీసులు : కలకత్తా - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనెక్స్, 13, నేతాజీ సుభాస్ రోడ్, పోస్టు బాక్సు నెం. 552.

మద్రాసు - రిజర్వ్ బ్యాంక్ బిల్డింగ్, పోర్టుట్రస్టు, పారి [illegible] రోడ్.

DA 65/204